PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ఉదయం +

హైదరాబాద్ శుక్రవారం 31-3-89 సంపుటం:75 సంచిక:360 పుటలు:8 వెల: రు.1.10పైసలు

రష్దీ హత్యనుకాదన్నాడు ప్రాణంపోగొట్టుకున్నాడు

బ్రస్సెల్స్, (బెల్జియం), మార్చి 30: బెల్జియం రాజధాని బ్రస్సెల్స్ లోని ఒక మసీదు వద్ద బుధవారం హత్యకు గురయినట్లు తాలీ సు లు తెలిపారు.

శ్రీ సాల్మన్ రష్దీ రచించిన సాటానిక్ వర్సెస్ పుస్తకంపై ఈ నాయకుడు నివర్ణలు చేసినప్పుడు కొన్ని బెదిరింపులు వచ్చాయని అనంతరం ఈ హత్య జరిగిందని తెలుస్తోంది.

సౌది అరేబియాకు చెందిన ఈ 36 సంవత్సరాల మత పెద్ద అబ్దుల్లా అల్ హర్ల్‌ను అతని సహాయకుడు సలీం బెహేర్‌ను కాల్చి చంపినట్లు ఇప్పటివరకు ఎవరూ ప్రకటించలేదని, ఎవరినీ ఈ విషయమై యింకా నిర్బంధించలేదని అధికారులు తెలిపారు.

విరిగిన దేహాలు ఇమామ్ కార్యాలయ ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు.

ఈ హత్యలకు పాల్పడ్డారని కొందరు

5 వారాల క్రితం ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శ్రీసాల్మన్ రష్దీపై ఇరాన్ మత నాయకుడు శ్రీ ఆయతుల్లా ఖొమేనీ విధించిన మరణశిక్షను శ్రీ అబ్దుల్లా నిరసించాడు.

ప్రజాస్వామ్య సమాజాల్లో ప్రతి వారికి తన ఆలోచనలు బహిర్గతంచేసే హక్కు వుందని ఆయన అన్నాడు. ఆయన పనిచేస్తున్న మసీదు లండన్ కేంద్రం పనిచేస్తున్న వరల్డ్ ఇస్లామిక్ లీగ్ కేంద్రంగా పనిచేస్తోంది.

అసెంబ్లీపై దాడి సంఘటన ప్రభావం



పోలీస్ కమీషనర్ బదిలీ: జిల్లాల్లో అనధికారసంఘాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 30:

శాసనసభలో బుధవారం సాయంకాలం జరిగిన సంఘటనలను పురస్కరించుకుని నగర పోలీసు కమీషనర్ శ్రీ ఎన్.వి.రావునీ, పశ్చిమ మండలం డి.సి.పి. శ్రీ రతన్‌ను ప్రభుత్వం బదిలీచేసింది.

వారం ఉదయం శాసన సభ సమావేశం ప్రారంభమవగానే ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు లేచి పైన విషయాన్ని వెల్లడించారు. నిన్న జరిగిన సంఘటనల పట్ల తాను ప్రభుత్వపరంగా విచారాన్ని వ్యక్తం చేస్తున్నానీ, ఈ మేరకు విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులను బదిలీ చేశామని శ్రీ ఎన్టీఆర్ తెలిపారు.

ఈ తరుణంలో ఒక సభ్యుడు "సస్పెండ్ చేయాలి" అని కేకవేసినప్పుడు సభాపతి శ్రీ జి. నారాయణరావు జోక్యం కల్పించుకొని-బదిలీ చేయటమే కాదు, విచారణకూడా జరపండని చెప్పారు.

అప్పుడు శ్రీ ఎన్టీఆర్, సమాధానమిస్తూ "బదిలీ చేశాం, విచారణ కొనసాగుతుంది" అన్నారు.

ఇది ఇలాఉండగా నిన్న సాయంకాలం సభా ప్రాంగణంలో ప్రవేశించి అలజడి సృష్టించిన 32 మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నెల రోజుల పాటు జైలు శిక్షను శాసనసభ అసాధారణ రీతిలో విధించింది.

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అక్రమంగా శాసనసభలో ప్రవేశించిన సంఘటనలో తమ విధులను విస్మరించిన నగరపోలీస్ కమీషనర్ శ్రీ అప్పారావుతో సహా సంబంధిత పోలీసు అధికారులందరిపై చర్యలు తీసికోవలసిందిగా శాసనసభ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

యువజన కాంగ్రెస్ కార్యకర్తల దౌర్జన్యం మూలంగా నిన్న రెండుసార్లు సభ వాయిదా పడటంతో కార్యక్రమాలు స్తంభించిపోయాయి. ఆ దౌర్జన్యంలో ఇద్దరు అటెండర్లు, ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు.

పోలీసుశాఖపై అజమాయిషీ

రాష్ట్రంలో పోలీసుల పనితీరును పర్యవేక్షించటానికి ఉన్నత స్థాయిలో అనధికారులతోకూడిన కమిటీని ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు అధికార-ప్రతిపక్ష సభ్యులకు హామీ ఇచ్చారు.

గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ గౌతు మ్యామసుందర శివాజీ, శ్రీ కె. ఎర్రన్నాయుడు అడిగిన ప్రశ్నకు హోమ్ మంత్రి శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డి సమాధానమిస్తుండగా శ్రీ ఎన్టీఆర్ జోక్యంచేసుకొని పై విధంగా చెప్పారు. అయితే అంతకుముందు శ్రీ మాధవరెడ్డి కమిటీల ఏర్పాటు ప్రతిపాదనప్రభుత్వానికి లేదని చెప్పారు.

దాంతో శ్రీ ఎర్రన్నాయుడులేచి జిల్లా స్థాయిల్లో అనధికార కమిటీలను వేసి పోలీసుల పనితీరుపై నిశిలన జరిపేందుకు చర్యలు తీసికోవని కోరారు.

అప్పుడు సభాపతి శ్రీ నారాయణరావు మాట్లాడుతూ పోలీసుల పని తీరుగా వుంటుంది కనుక సమీక్షి చేందుకు అనధికార కమిటీలకు అవకాశముండదని చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ ఎన్టీఆర్ జోక్యం చేసుకొని శాంతిభద్రతల పరిరక్షణ ప్రభుత్వం బాధ్యత అనీ, కనుక మంచి చెడ్డలన్నీ ప్రభుత్వమే అట్టిపెట్టుకుంటుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులు చట్టాలను అతిక్రమించి వ్యవహరిస్తున్నారనీ కనుక ఇలాంటి కమిటీల ఏర్పాటు అవసరమని చెప్పారు.

ఇలాంటి కమిటీల అవసరం ఎంతైనా వుందని శ్రీ నర్రారాఘవ రెడ్డి చెబుతూ అనధికార కమిటీకి జిల్లా కలెక్టర్‌తో ముడిపెట్టాలని కోరారు.

జిల్లా ప్లానింగ్ బోర్డు సమావేశాల్లో ఆయా రేంజుల డి.ఐ.జి. లను, పోలీసు సూపరింటెండెంట్లను పిలిపించి పోలీసులపని తీరును సమీక్షించాలని శ్రీ వన్నాల శ్రీ రాములు సూచించారు.

అందుకు శ్రీ ఎన్టీఆర్ తిరస్కరించి అనధికార కమిటీలో ఏవి అంశాలను చేర్చాలో పరిశీలిస్తామని హామీఇచ్చారు.

పి.సి.సి.లో వేధింపులవ్యతిరేకవిభాగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 30:

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై, సానుభూతి పరులపై కొనసాగుతున్న వేధింపులపై దర్యాప్తు జరిపేందుకు రిటైర్డు పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు అధ్యక్షతన వేధింపు వ్యతిరేక విభాగాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఏర్పాటు చేసింది.

గురువారం సాయంకాలం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పి.సి.సి అధ్యక్షుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి పైవిషయాన్ని వెల్లడించారు.

రాష్ట్రంలో హరిజన-గిరిజనులపై, కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసు వేధింపులెక్కడ జరిగినా నిజనిర్ధారణ కమిటి వెళ్తుందని ఆయన చెప్పారు. ఈ విభాగానికి కన్వీనర్‌గా మరో రిటైర్డు ఐ.పి.ఎస్. అధికారి శ్రీ ఎం. వి. నారాయణమూర్తి సభ్యులుగా శ్రీయుతులు డి.కె. సమరసింహారెడ్డి, ఆలపాటి ధర్మారావు, పసల పెంచలయ్య వ్యవహరిస్తారని ఆయన వివరించారు.

ఇది ఇలా వుండగా ఏప్రిల్ 16న గుంటూరులో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న మున్సిపాలిటీల చైర్మెన్ల, కౌన్సిలర్ల, కార్పొరేటర్ల సదస్సు జరుగుతుందనీ, ఇందులో సుమారు 2500 మంది పాల్గొంటారనీ, బ్రహ్మాండమైన ఊరేగింపు జరుగుతుందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సదస్సులో కేంద్ర మంత్రి మొహిసినా కిద్వాయ్ పాల్గొంటారనీ, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వేధింపులకు కాంగ్రెస్ అధికారంలో వున్న మున్సిపాలిటీలు ఎలా గురిఅవుతున్నాయో చర్చిస్తామని ఆయన అన్నారు.

ఇదే విధంగా మేనెల మొదటి వారంలో తిరుపతిలో చేనేత కార్మికుల సదస్సు జరుగుతుందనీ, శ్రీ రామ్‌నివాస్ మీర్డా, శ్రీమతి పవులో జయకర్ ఈ సదస్సులో పాల్గొంటున్నారనీ, మేనెలలోనే వరంగల్‌లో గీత కార్మికుల సదస్సు, మరో ప్రాంతంలో విద్యుత్ కొత బాధితుల సదస్సు, హైదరాబాద్‌లో అన్ని వర్గాలవారితో కూడిన బ్రహ్మాండమైన ఊరేగింపు నిర్వహిస్తామని శ్రీ రెడ్డి తెలిపారు.

కాగా "ప్రజాస్వామ్యరక్షణ" ప్రచార కార్యక్రమం, పండిట్ నెహ్రూ శత జయంత్యుత్సవ కార్యక్రమాలు చాలా చురుకుగా కొనసాగిస్తున్నామనీ, ప్రతిచోట నుంచి ప్రతిస్పందన కనిపిస్తున్నదనీ, యువతరం నుంచి మద్దతు లభిస్తున్నదని శ్రీ రెడ్డి తెలిపారు.

తెలంగాణా జిల్లాల్లో ఈ కార్యక్రమం పూర్తయిపోయిందనీ, ఏప్రిల్ 8 నుంచి మళ్ళీ దీన్ని ప్రారంభిస్తామని శ్రీ రెడ్డి పేర్కొంటూ 13న ఒంగోలు, 15న ఏలూరు, 19న విజయనగరం, 20న శ్రీకాకుళం, 22న కడప, 23న అనంతపురం, 24న కర్నూలులో ఈ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

అసెంబ్లీ రద్దు చేయడు

ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రజల్లో శ్రీ ఎన్టీఆర్‌కు మద్దతు లేదనీ అందుకే అసెంబ్లీని రద్దుచేయరని శ్రీ రెడ్డి చెప్పారు.

మరోప్రశ్నకు సమాధానంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేశానికి లోనయి శాసన సభలో ప్రవేశించి వుండొచ్చనీ, అయితే సభాపతి రూలింగ్ ఇచ్చినందున తానేమీ వ్యాఖ్యానించనని ఆయన అన్నారు.

శ్రీ రాజీవ్ గాంధీపై శ్రీ అశోక గజపతిరాజు చేసిన వ్యాఖ్యను ప్రస్తావించగా "అదో మెంటల్ కేసు పిచ్చి కుదుర్చుతాం" అని శ్రీ జనార్దనరెడ్డి జవాబిచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ గూర్చి అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధాన మివ్వటానికి నిరాకరించారు.

ఎందుకొచ్చినగొడవ? హాయిగా పెళ్లిచేసుకుంటా!

లండన్, మార్చి 30:

బ్రిటన్‌లో సంచలనం కలిగించిన మాజీ 'మిస్ ఇండియా' పామెలాబోర్డెస్ యిప్పుడు బలిద్వీపంలో తేలట!

భారత్‌కు చెందిన తన చిన్ననాటి స్నేహితురాలు షబ్నం సంవత్సరాల ఫైన్ వద్ద ఆమె తలదాచుకుంటోందని వార్తలు వాయిదా పత్రికలు అయితే ఆమె యిప్పుడు తనవద్దలేదు షబ్నం 1988 జూలైలో "ఎందుకొచ్చిన గొడవ యిదంతా?-హాయిగా పెళ్లిచేసుకుంటాను" అని పామెలా చెప్పిందని, ఆమె యిప్పుడు ఎక్కడ వున్నదీ తనకు తెలియదని షబ్నం వివరించారు.

తనపై చెలరేగిన వివాదం వల్ల బతుకంతా పాడయిపోయిందని పామెలా భావిస్తోందని ఆమె చెప్పారు. ఈ గొడవ అంతావిని తాను పెళ్లాడదలచిన లండన్ స్టాక్ బ్రోకర్ నిక్ ఆడం ఏమనుకుంటాడోనని పామెలా భయపడుతోందని ఆమె తెలిపినట్లు డైలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక వెల్లడించింది.

పునాదిరాళ్లపై ఎం.ఎల్.ఎ.లకు స్వేచ్ఛ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 30:

ఇక ముందు తమతమ నియోజక వర్గాలలోని వివిధ పథకాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం ఆయా శాఖల కార్యదర్శుల నుంచి శాసన సభ్యులు అనుమతి పొందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు ప్రకటించారు.

శాసనసభలో స్వల్పవ్యవధి ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు చేసిన వ్యాఖ్యలకు శ్రీ ఎన్టీఆర్ వివరణ ఇస్తూ పై విషయాన్ని వెల్లడించారు.

శ్రీ నెమురుగొమ్ముల యతిరాజారావు శంకుస్థాపన వ్యవహారంపై లేవనెత్తిన ఈ స్వల్ప వ్యవధి ప్రశ్న సందర్భంగా సభలో కొంత సేపు గందరగోళం జరిగింది. సభాపతి శ్రీ జి. నాగాయణరావు లేచినిలబడి సభ్యులను సభ్యులను శాంత పరచాల్సివచ్చింది.

ప్రభుత్వ అధికారులు, జిల్లా కలెక్టర్లు శంకుస్థాపనలు చేయాలనీ, ప్రారంభోత్సవాలు చేయటాన్నీ నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం నిజమేనని ముఖ్యమంత్రి తరపున న్యాయశాఖ మంత్రి శ్రీ ఆనందరావు చెప్పారు.

అందుకు శ్రీ యతిరాజారావు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కావటం లేదనీ, వరంగల్ జిల్లాలో కలెక్టరు జాయింట్ కలెక్టరు పోటీలు పడుతూ శంకుస్థాపనలు చేస్తున్నారని చెప్పారు. అప్పుడు శ్రీ ఎన్టీఆర్ జోక్యం చేసుకొని ఉత్తర్వులు అమలు చేయని ఆ అధికారులపై చర్యలు తీసికుంటామని చెప్పారు.

ఈ తరుణంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి లేచి ఈ ఉత్తర్వు శాసన సభ్యులకు కూడా వర్తిస్తుందా అని ప్రశ్నించినప్పుడు న్యాయశాఖామంత్రి వర్తించదని చెప్పారు.

ప్రభుత్వాధికారులు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయరాదని 1983 లో ఒకసారి 1988లో మరోసారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి చెప్పారు.

అప్పుడు శ్రీ బాగారెడ్డి అభ్యంతరాన్ని తెలుపుతూ శాసన సభ్యులేవైనా తమ తమ నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు చేయాలంటే ఆయాశాఖల కార్యదర్శుల అనుమతి తీసికోవాలసి వస్తుందనీ, ఇది సభ్యుల హక్కులకు భంగం కలిగించే రీతిలో వుందని అన్నారు.

తమతమ నియోజక వర్గాల్లో ప్రజాప్రతినిధులు కార్యక్రమాలు నిరవ్యంతరంగా చేసుకోవచ్చనీ, అన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించవలసిందిగా కట్టుదిట్టమైన ఉత్తర్వులు చేశామని శ్రీ ఎన్టీఆర్ అన్నారు. తమ ఇష్టమొచ్చిన రీతిలో ఏర్పాట్లు చేసికొనే బదులు అధికారులకు చెబితే చేస్తారని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఈ తరుణంలో అధికార పక్షానికి, కాంగ్రెస్ పక్షానికి నడుమ కొన్ని క్షణాలపాటు వాగ్వివాదం జరిగింది.

సి.పి.ఎం.కు చెందిన శ్రీ పుతుంబాక వెంకటపతి మాట్లాడుతూ ఆర్భాటంగా చేస్తున్న శంకుస్థాపనలకు కావల్సిన ఇటికలు, సిమెంటుకు ఎవరు ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు.

పునాదిరాళ్ళను వేయటం ఆపివేసి ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టాలని శ్రీ విద్యాసాగరరావు కోరారు.

శ్రీ కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కొత్తగూడెంలో శ్రీ జలగం వెంగళరావు, శ్రీ పోతేదార్ల సభకు తనకు ఆహ్వానమందలేదని చెప్పారు. ఈ విషయాన్ని శ్రీ రజబలీకూడా నిర్ధారిస్తూ తాను, శ్రీ చందాలింగయ్య తప్ప మిగతా ఎమ్మెల్యే లెవరూ ఆసభలో లేరన్నారు. తమ హక్కులను రక్షించాలని ఆయన సభాపతిని కోరారు.

అప్పుడు కాంగ్రెస్ సభ్యులు సైతం తమకు ఆహ్వానాలు అందటంలేదని చెప్పారు. శ్రీ సమరసింహారెడ్డి తీవ్ర సహకారంతో మాట్లాడుతూ శ్రీ కాళహస్తిలోని డిగ్రీకళాశాల శంకుస్థాపన శ్రీ చంద్రబాబు నాయుడుతో చేయించారని ఆరోపిస్తూ ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఆయన ముఖ్యమంత్రి అల్లుడు కావటమేనా ప్రాముఖ్యత ఇవ్వటానికి కారణమని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

అందుకు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆక్షేపణ తెలుపుతూ తూర్పు గోదావరి జిల్లాలో శ్రీ సమరసింహారె

(మిగతా 2 వ పేజీలో)

సమాజంలో మౌలిక మార్పుకే మాకృషి

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 30:

సమాజంలో ఒక మౌలికమైన మార్పు తేవాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందనీ, అన్ని రంగాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మల్యాల రాజయ్య గురువారం శాసన సభలో హామీ ఇచ్చారు.

శాసన సభలో ద్రవ్య వినియోగపు బిల్లుపై జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ రాజయ్య పైవిధంగా సమాధానం చెప్పారు.

గౌరవ సభ్యుల సూచనల మేరకు అన్ని కార్యక్రమాలను సక్రమంగా అమలు పరుస్తామని మంత్రి హామీ ఇవ్వటంలో బిల్లు సభ ఆమోదం పొందింది.

ఎన్టీఆర్-రింగ్ మాస్టర్

ఆంధ్రప్రదేశ్ ద్రవ్య వినియోగపు బిల్లుపై కాంగ్రెస్ (ఐ) పక్ష ఉపనాయకుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ సర్కస్‌లో రింగ్ మాస్టర్‌లాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ మంటే ఆయన ఒక్కడేనన్నట్లు భావిస్తున్నారని విమర్శించాడు.

ముఖ్యమంత్రి సభలో వున్నా లేక పోయినా మంత్రులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలంటే భయపడతారని, వారికి స్వతంత్రం లేదని శ్రీరావు వ్యాఖ్యానించాడు.

పాఠశాల ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు ఇవ్వలేదని, పోలీసు శాఖలో అవినీతి పెరిగిపోయిందని, తూర్పుగోదావరి జిల్లాలో అమాయక ప్రజలపై అక్రమ కేసులు బనాయించి పోలీసులు డబ్బులాగుతున్నారని, వెనుకబడిన తరగతులకు, వృత్తి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆయన విమర్శించాడు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఇస్తున్న పెన్షన్‌ను 500 నుంచి 750 రూపాయల వరకు పెంచాలని, నకిలీ స్వాతంత్ర్య సమరయోధులను శిక్షించాలని, పేదపండితులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశాడు.

సిపిఐ పక్ష నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వవ్యాప్త సంక్షోభంలో కూరుకుపోయిందని, వనరులులేవు, అంతెలేని గారడితప్ప సాధించిందేమిలేదు, నిధులు లేవు- నిధులులేవు. ఇది అపకీర్త ప్రభుత్వమని" శ్రీ రాజేశ్వరరావు తీవ్రంగా శాసనసభలో విమర్శించాడు.

విద్యావిధానాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేసిందని, రైగులు పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించటంలేదని ఆయన అన్నాడు. లాంఛనప్రాయంగా వరిపంటలు పెడితే ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఆయన గుర్తుచేశాడు.

సంఘటిత దుర్మార్గంలో కూడిన పోలీసువ్యవస్థ ఈ ప్రభుత్వాన్ని క్రింగి లేదని ఆయన వ్యాఖ్యానించాడు.

అసమర్థ ప్రభుత్వం

"ప్రణాళికా బద్ధమైన ప్రగతికూర్పు అర్థిక క్రమశిక్షణ పూర్తిగా లోపించింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. వనరులులేవు, అంతెలేని గారడితప్ప సాధించిందేమిలేదు, నిధులు లేవు- నిధులులేవు. ఇది అపకీర్త ప్రభుత్వమని" శ్రీ రాజేశ్వరరావు తీవ్రంగా శాసనసభలో విమర్శించాడు.

విద్యావిధానాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేసిందని, రైగులు పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించటంలేదని ఆయన అన్నాడు. లాంఛనప్రాయంగా వరిపంటలు పెడితే ప్రజల సమస్యలు పరిష్కారం కావని ఆయన గుర్తుచేశాడు.

సంఘటిత దుర్మార్గంలో కూడిన పోలీసువ్యవస్థ ఈ ప్రభుత్వాన్ని క్రింగి

(మిగతా 2 వ పేజీలో)

అవధాన

ఎవరిని కాపాడుటకో
రహస్యాలు దాచేస్తే!
అడుకొనే వారెవ్వరు
ఊబిలోన దూకేస్తే!!

ఇందిరమ్మ హత్యవెనుక
కనిపించని హస్తం!
స్వదేశమో, విదేశమో
తేలాలి సమస్తం!!

-మధుర

వ్యాఖ్యానించే హక్కు అందరికీ వుంది

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 30:

సంచల నాత్మకమైన ఠక్కర్ కమీషన్ నివేదిక గురించి వ్యాఖ్యానించేందుకు దేశంలోని పాడిలందరికీ అన్ని పార్టీల వారికి హక్కు వుందని, అదేవిధంగా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పూసపాటి అశోక గజపతిరాజు వ్యాఖ్యానించారని పార్టీ నాయకులు శ్రీ కె. కళా వెంకట్రావు, శ్రీ వి. ఇంద్రారెడ్డి, శ్రీ మింజేటి పద్మనాభం సంయుక్తంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర శాసన సభపై యూత్ కాంగ్రెసు కార్యకర్తలు దాడి చేసి అమానుషంగా ప్రవర్తించడం సభ్య ప్రపంచానికే మాయని మచ్చగా వారు నిరసించారు.

గూండా దాడులతో ప్రజల హక్కులు కాలరాయాలనే కాంగ్రెసు పైశాచిక వాడ రీతిగా దుయ్యబట్టారు.

శ్రీయుత ప్రధాని హత్యపై జస్టిస్ ఠక్కర్ యిచ్చిన నివేదికను పార్టీ మెంబర్లూ, ప్రజలు ముందు పుంతకుంటాలని వుంటారని, చివరికి పార్టీ మెంటుకు అందించేటప్పుడు కూడా అందులోని కొన్ని భాగాలను మినహాయించి అందించారని తెలుగుదేశం నాయకులు అన్నారు.

శ్రీఆర్.కె.ధావన్ వెనుక మరొక అదృశ్య హస్తం వుందనే అనుమానాన్ని ఠక్కర్ సూచించడంలో ఆ అదృశ్య హస్తం ఎవరో తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు లేదా? అని వారు ప్రశ్నించారు.

అమానుషమైన ఈ కుట్రలో ఎవరెవరికెంతపాత్ర వుందో నిర్ధారణ చేయకుండా తీవ్ర మత వైషమ్యాలు రెచ్చగొట్టి అసలు నేరస్తులను రక్షించేందుకు తీవ్రమైన ప్రయత్నం జరిగినట్లుగా ఠక్కర్ నివేదికవల్ల తెలుస్తోందని తెలుగుదేశంపార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

టి. వి. సీరియల్
రామాయణ్
6 వ పేజీలో

ఎన్.టి.ఆర్.కు విధేయుడినే: తిమ్మారెడ్డి

హైదరాబాదు, మార్చి 30:

తెలుగుదేశం పార్టీకి పార్టీ నాయకుడు శ్రీ ఎన్.టి.రామారావుకు తాను పూర్తిగా విధేయుడినేనని కర్నూలు జిల్లా నందికొట్కూర్ శాసన సభ్యుడు శ్రీ జి.వి తిమ్మారెడ్డి నేడు స్పష్టం చేశాడు.

శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం లేదని, తాను స్వయంగా చెప్పినట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించాడు. ఆ విధంగా తాను చెప్పలేదనీ, అసలు రాజీనామా చేసే ఉద్దేశ్యమే లేకపోతే చేయడం లేదని చెప్పే ప్రసక్తి ఎందుకు వస్తుందని ఆయన అన్నాడు.

నేడు బ్యాంకులు పనిచేస్తాయి

న్యూఢిల్లీ, మార్చి 30

నేడు కూడా బ్యాంకులు పనిచేస్తాయని వస్తున్నట్లు చెల్లించవలసిన వారు రేపు కట్టేందుకు జరుపవచ్చునని ఒక అధికారిక ప్రకటనద్వారా తెలిపింది.

గజపతిఇంటిముందు యూత్‌కాంగ్రెస్‌ధర్నా, అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30:

స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ హత్యలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి హస్తముందని వ్యాఖ్యానించినందుకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక గజపతి రాజు నివాసం ముందు ధర్నా జరిపిన ఎన్.ఎస్.యు.ఐ కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావుతో పాటు మరికొంతమంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ గజపతిరాజు అలాటి వ్యాఖ్యలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.

గురువారంనాడు శాసనసభ వద్ద భద్రతా సిబ్బంది పడిపోవడం చేసిన దౌర్జన్యం

రాష్ట్ర వ్యాప్తంగా 7వరకు సాగుకు నీరు విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30 :

రాష్ట్రంలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద రైతులకు ఏప్రిల్ 7వ తేదీ వరకు నీరు సరఫరా చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గురువారంనాడు శాసనసభలో హామీ ఇచ్చారు.

నాగార్జునసాగర్ ఎడమ, కుడికాలువల క్రింద, తె. సి. కాలువ క్రింద, తుంగభద్ర, దిగువ కాలువ క్రింద, రాజోలిబండ మళ్ళింపు పథకం క్రింద నీటి సరఫరా పై శ్రీయుతులు సి. వెంకటపతి, ఎ. లక్ష్మీనారాయణ, ఎం. రామకిషన్‌రావు, ఎన్. రామచంద్రారెడ్డి, వి. హనుమంతు సి. సర్వారెడ్డి, యు. పాండయ్య, ఎన్. నర్సింహారెడ్డి, సి. హెచ్. విద్యాసాగరరావు, తె. ఆదెన్న, సి. హెచ్. జయరాం బాబు, వి. రాంభూపాల్‌చౌదరి, డి. కె. పద్మనాభరెడ్డి, కె. వి. సుబ్బారెడ్డి, ఎం. అంకిరెడ్డి, మహ్మద్ జానీ ప్రభృతులు శాసనసభ నిబంధన 304 క్రింద ఇచ్చిన నోటీసులకు ముఖ్యమంత్రి సమాధానంగా పై విషయం తెలిపారు.

ప్రాజెక్టులలో నీరు అడుగు చుక్క ఉన్నంత వరకు రైతుల పంటలను రక్షించడం జరుగుతుందని, జల విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయినా రైతుల పక్షమున్ని మాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

రైతులనీటి అవసరాన్ని బట్టి రైతుల పంటలు నాశనం కాకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వలకు అవసరాన్ని బట్టి సరఫరాను కేటాయింపులు చేయడం జరుగుతుందని వివిధ పార్టీల సభ్యులు వెలుబుచ్చిన ఆందోళనలకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలిపారు.

వివిధ ప్రాజెక్టుల క్రింద నీటిను రైతులకు సక్రమంగా పంపిణీ చేయడానికి, క్రమబద్ధమైన పంటల విధానాన్ని పరిశీలించడానికి ఉన్నతాధికారుల కమిటీని నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

తుంగభద్ర దిగువ కాలువ నీటి సరఫరాకు సంబంధించి తాను కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బొమ్మైతో కూడా చర్చించానని, నలుగు రోజుల పాటు సరిగా నీరు మాత్రమే యీకాలువలో ఉన్నదని, ఏప్రిల్ 7వ తేదికి ఈ కాలువ క్రింద సందే పంటలను కూడా సరి రక్షించడం జరుగుతుందనిముఖ్యమంత్రి తెలిపారు.

పంటలకు నీటి సరఫరా విషయంపై ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల వారు తన నివాసం వద్ద విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఏప్రిల్ 7వ తేదీ వరకు పంటలకు నీరు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఆయన తెలిపారు.

వివిధ ప్రాజెక్టుల క్రింద కాలువల మరమ్మతులు తదితర ఇరిగేషన్ పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చే టెండర్ విధానాన్ని రద్దుచేసి, స్థానిక సంస్థలకు, సహకార సంస్థలకు ఇచ్చి వాటికి మరమ్మత్తులు చేయాలని ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఏప్రిల్ నెలాఖరు వరకు రబీ పంటలకు నీటిసరఫరా చేయాలని వివిధ పార్టీల సభ్యులు చేసిన సూచనకు ముఖ్యమంత్రి సమాధానం చెపుతూ కాలువలకు మరమ్మతులు చేయవలసి ఉన్నందున నీటి సరఫరాకు వీలు ఉండదని ఆయనన్నారు.

ప్రసంవత్సరం మార్చి 15వ తేదీ నాటికే కాలువలకు నీటి సరఫరాను నిలిపివేయడం జరుగుతున్నదని, కాలువల పూడిక తీసి చేయడం లాంటి మరమ్మతులను చేపట్టడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

తె. సి. కెనాల్‌కుడ 9కోట్లు, నాగార్జునసాగర్ కుడి కాలువకుడు 4కోట్ల 10ష, తుంగభద్ర దిగువ కాలువకు 2కోట్ల 50లక్షల రూపాయలు మరమ్మత్తులకు కేటాయించడం జరిగినదని వ్యవసాయ అవసరాలకు నీరు ఇస్తే ఈ మరమ్మతు పనులు జరగవని ఆయన తెలిపారు.

కాలువలు మెరక పేసుకుపోతున్నాయని, మెరక పూడికతీత తీసివేయడానికి వ్యవధి తక్కువగా ఉన్నదని ఆయన అన్నారు.

వివిధ ప్రాజెక్టుల క్రింద ఉన్న నీటిలో ఒక వంతు విద్యుత్‌కు వినియోగించవలసిఉండగా మనం రెండు వంతుల నీటి పై ఆధారపడ్డామని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ఉన్న నీటిను వ్యవసాయానికే వినియోగిస్తే విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, ఏదో ఒకదానికి ప్రాధాన్యత ఇచ్చి నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు.

కర్ణాటక రాష్ట్రం ఆధ్రంగా నీ యోగిస్తున్న ఉభయ రాష్ట్రాల జలాల విషయంపై ఒక సదస్సుకాన్ని నియమించడానికి ప్రభుత్వం అంగీకరించిం

(మిగతా 4వ పేజీలో)

బోడో లచే అధికారి హత్య

గౌహతి, మార్చి 30 :

బోడోతీవ్రవాదులు నిన్న కూడా సరిహద్దుల్లోని బైరబీకుండాలో రక్షణ మంత్రిత్వశాఖ, గూఢచారి విభాగానికి చెందిన కార్యాలయంపై దాడి చేసి సెక్షన్ ఆఫీసర్ శ్రీ భూపేన్‌దాస్‌ను కాల్చివేసి, జతిన్‌దాస్ అనే మరో వ్యక్తిని గాయపరచినట్లు తెలిసింది.

7గురు సభ్యులున్న ఈ బోడో తీవ్రవాద బృందం జరిపిన దాడిలో గాయపడిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించారు.

కాగా ఆదివారం బోడో విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేకరాష్ట్రానికై జరుగుతున్న పదిరోజుల అస్సాం బంద్‌లో భాగంగా నేడు కూడా కోక్రాఝార్ జిల్లా ఉదల్‌గిరి సబ్ డివిజన్లలో ప్రజాజీవితం పాక్షికంగా స్థంభించింది.

ఉత్తర, తూర్పు సరిహద్దు రైల్వే వారు కొన్ని రైళ్ళను ఈ బంద్ సందర్భంగా రద్దు చేశారు.

ఎం.ఎల్.ఎలకు స్వేచ్ఛ

(1వ పేజీ తరువాయి)

క్షి, పార్లమెంట్ సభ్యుడు శ్రీ టి. బాలాగౌడ్ శంకుస్థాపనలు చేశారన్నారు. "బ్యాట్ పాల్లర్లకు, బార్ ... వున్నవారు వెళ్ళి ... ఉన్నారు" అని ... వ్యాఖ్యానించారు ... ముఖ్యమంత్రి ... తమని పిల్చి పలకలేదని విస్తుచేశారు.

సాధారణంగా ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులకు ఆయాసభల్లో అధ్యక్షత వహించే అవకాశం కల్పించారని ఆయన కోరారు.

అప్పుడు శ్రీ ఎన్టీఆర్ సమాధానం చెబుతూ తాను వెళ్ళే ప్రతిచోట ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులను మాత్రమేకాక, జిల్లాలోని శాసనసభ్యులందరినీ ఆహ్వానిస్తానన్నారు. "అధ్యక్షా మరో విషయం. ముద్దుమూరు జమ్మలమడుగునియోజకవర్గంలో వుందన్న విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తుచేస్తున్నాను" అని శ్రీ ఎన్టీఆర్ అనగానే శ్రీ మైసూరారెడ్డి, శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభృతులు అది "కమలాపురం నియోజక వర్గంలోవుంది. అదికూడా తెలియకపోతే ఎలా" అని చెప్పారు.

శంకుస్థాపనలకయ్యే ఖర్చు ప్రాజెక్టుల ఖర్చులో చేరుతుందని కూడా శ్రీ ఎన్టీఆర్ అన్నారు. ఈ సందర్భంలో సభ్యులు వాగ్వివాదానికి పాల్పడుతుందనా సభాపతి లేచి నిలబడి సంయమనాన్ని పాటించమని ఆదేశించారు.

అనంతరం శాసనసభ్యుల గౌరవానికి భంగం కలగని రీతిలో వ్యవహరించమని సభాపతి ప్రభుత్వాన్ని ఆదేశించారు.

కర్షక పరిషత్ ప్రారంభం

కామారెడ్డి, మార్చి 30 :

కామారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండల కర్షక పరిషత్‌ను స్థానిక శాసన సభ్యుడు శ్రీ అడ్డగుంటి కృష్ణమూర్తి ఇటీవల ప్రారంభించారు.

తిరుపతిలో 8మందికి ఎయిడ్స్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30:

అమెరికా, ఆఫ్రికా ఖండాలలో తీవ్ర పరిణామం సృష్టించి, ఇప్పుడిప్పుడే యితర ప్రపంచదేశాలకు శరవేగంతో ప్రాకుతున్న ఎయిడ్స్(ఎక్విర్డ్‌ఇమ్యూన్ డిఫిషియన్స్ సిన్‌డ్రోమ్) మహమ్మారి వ్యాధిని నివారించేందుకు ఇంతవరకు మందులు కనుగొనలేకపోయినా, కనీసం వ్యాధి రాకుండాచూసే ఏర్పాట్లు పరిస్థితులు కల్పించే విధంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు, వైద్య నిపుణుల వివిధ పరిశోధనలు చెయ్యాలని రాష్ట్ర, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి డా. జి. కుమారస్వామిరెడ్డి తెలిపారు.

గురువారం మధ్యాహ్నం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రి సెమినార్ హాలులో "ప్రపంచ ఆరోగ్య సంస్థ, (డబ్ల్యు.హెచ్.ఓ) జరిపిన 'ఎయిడ్స్ సెమినార్'లో పాల్గొంటూ శ్రీ రెడ్డి పై విధంగా అన్నారు.

అమెరికా, ఆఫ్రికా దేశాలలో 1981నుంచి ప్రారంభమైన ఈఘటయంకర వ్యాధికి ఇంతవరకు 2,500 మంది బలియ్యారని ఆయన చెప్పారు.

మన దేశంలో ముఖ్యంగా బొంబాయిలో 'ఎయిడ్స్' వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయని అందుకు కారణం అక్కడ వ్యభిచారం విశృంఖలంగా సాగుటమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

ఇక ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో 8 మంది ఎయిడ్స్ వ్యాధికి గురయి నట్లు అందులో ఏడుగురు తిరిగి కోలుకోలేని స్థితికి వచ్చినట్లు మిగిలిన 7 గురి పరిస్థితి పర్వాలేదని ఆయన అన్నారు.

మన రాష్ట్రంలో తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాదులలో "ఎయిడ్స్ నివారణ కోసం, పరిశోధన కోసం ప్రత్యేక సెల్స్‌ను వుంచినట్లు ఆయన చెప్పారు.

ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్, టిపిగోపనయ్య మాట్లాడుతూ వివిధ డ్రగ్స్ స్వలింగ సంపర్కం, వ్యభిచారం, సుఖవ్యాధులు, మొదలయిన వాటివల్లనే ఎయిడ్స్ వ్యాధి విశృంఖలంగా ప్రాకిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యభిచారం చేసేవారికి అర్థం అయ్యే భాషలో 'వద్దని' నచ్చచెప్పాలని ఆయన కోరారు.

ప్రసంచ ఆరోగ్యసంస్థ వారు ఆర్థికంగా, సాంకేతికంగా వైద్యపరంగా సూ, ఎయిడ్స్‌వ్యాధి నివారణ కోసం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని. అందులో భాగంగానే ఇక్కడ సదస్సు ఏర్పాటు చేశారని అన్నారు.

ప్రముఖ వైద్యురాలు శ్రీమతి సుహాసినీ రెడ్డి మాట్లాడుతూ, వ్యాధి సోకే ప్రమాదం తెల్పే లక్షణాలు వున్నట్లు వైద్యులను సంప్రదించడంలో ఎలాంటి మొహమాటపడరాదని చెప్పారన్నారు. 'ఆరోగ్యవిద్య' గురించి ముమ్మరంగా ప్రచారం చెయ్యాలన్నారు. రానున్న కాలంలో 1మిలియన్ మంది ప్రజలకు ఎయిడ్స్‌వ్యాధి సోకే ప్రమాదం వుందని ఆమె చెప్పారు.

అమెరికా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా న్యూయార్క్ మొదలయిన దేశాలలో "హోమోసెక్సువల్" కార్యక్రమం వల్ల 50శాతం మందికి ఎయిడ్స్‌వ్యాధి అంటుకుందని ఆమె అన్నారు.

ఇంకా గర్భవతులు, రక్తం మార్పిడి చర్యలు మొదలయిన వాటి వల్ల ఇండియాలో 1శాతంమందికి ఎయిడ్స్ వ్యాధి వచ్చే హేచనలు వున్నాయని ఆమె అన్నారు.

ఈ భయంకర వ్యాధిని నిర్మూలించేందుకు మందులు లేకపోయినా, వ్యాధి రాకుండా నివారించేందుకున్న వివిధ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం వుందని ఆమె తెలిపారు.

ఈనెల 30,31,ఏప్రియల్ 1వ తేదీలలో మూడు రోజుల పాటు 'ఎయిడ్స్ వ్యాధి నివారణ గురించి విస్తృతంగా, వివరంగా చర్చలు జరుపుతారు.

అప్పలనాయుడు విధేయుడే

హైదరాబాదు, మార్చి 30:

కొన్ని వార్తా పత్రికలలో 'అసమ్మతీయులు విశాఖ జిల్లా తమ్ముళ్ళు' అని వచ్చిన వార్తలలో 'సుధాకర్ చేసిన, తాను తెలుగుదేశం పార్టీకి అంకితమైన వాడనని. నందమూరి నాయకత్వానికి ఎల్లవుడు విధేయుడినని ఎంఎల్‌ఏ, శ్రీ వి. అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కొంతమంది ప్రతిపక్ష నాయకులు తనపై కుట్ర చేస్తున్నారని, ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని ఆయన అన్నారు. తాను పదవులకోసం ఆశించేది లేనిది తమ నాయకుడు శ్రీ యన్‌టిఆర్‌కి సార్టీ యావత్తుకు, ప్రజలకు తెలుసునని, పదవిలేకపోతే పనిచేయలేని అసమర్థుడిని కానని ఆయన చెప్పారు. తమ నాయకునిపట్ల, పార్టీ పట్ల ఆయన అంకిత భావాన్ని పునరుద్ఘాటించాడు.

నిరుద్యోగుల ప్రాణాలు కాపాడండి

హైదరాబాదు, మార్చి 30 :

యువకులు నిరుద్యోగాన్ని భరించలేక మత్తు పానీయాలు తీసుకొని అత్మహత్యలకు పాల్పడుతున్నారని, మహిళలు కూడా వరకట్న సమస్యలతో సతమతమవలేక అత్మహత్యలకు గురి అవుతున్నారని, అఖిల భారత వ్యవసాయ ఉపాధి సంఘం, కర్నూలు శాఖ అధ్యక్షుడు శ్రీ పి.వి. రమణ ఒక పత్రికా ప్రకటనలో అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలవల్లనే ఈ పరిస్థితులు పుట్టుకువస్తున్నాయని. నిరుద్యోగం నుండి తప్పించడానికి లేక కొంతమంది యువకులు వ్యక్తిగత చర్యలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. విద్యావంతులైన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని. వీరు నిరుద్యోగంలో నిరాశ నిస్పృహలకు లోనై అమాయకత్వానికు లోనుకాకుండా చూడాలని శ్రీ రమణ ప్రభుత్వాన్నికోరారు.

వ్యవసాయ పట్టభద్రులు కోళ్ళెంపెంపకానికు తమ అనుచరులు పోరాడతారని ఆయన వెల్లడించారు.

(ని)

కర్నూలు జిల్లా ప్లానింగ్‌బోర్డు సమావేశం

అదోని, మార్చి 30 :

ఏప్రిల్ 4న కర్నూలు జిల్లా ప్లానింగ్ బోర్డు సమావేశం జరుగుతుందని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ జి. నాగిరెడ్డి ఈ సమావేశానికి హాజరవుతారని, తెదే పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ మీనాక్షినాయుడు తెలిపారు.

జిల్లాలోని 18 మంది మండల అధ్యక్షులు తెదే పార్టీకి రాజీనామా ఇస్తున్నారన్న వార్తను ఆయన ఖండిస్తూ, ఇందులో వాస్తవం లేదని ఆయన అన్నారు. మార్చి 20వ తేదీన కర్నూలు జిల్లా శాసనసభ్యులు ముఖ్యమంత్రిని కలిసినపుడు ఏప్రిల్ 15వ తేదీ వరకు సంగభద్ర జలాలను యివ్వడానికి ముఖ్యమంత్రి హామీ యిచ్చినట్లు ఆయన తెలిపారు.

(సం)

పన్నుల సవరణ బిల్లుకి రాష్ట్రపతి అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 30:

1989 సంవత్సరపు వ్యక్తిగత పన్నుల సవరణ బిల్లుకు రాష్ట్రపతి శ్రీ వెంకటరామన్ ఆమోద ముద్ర వేశారు.

ఈ సవరణ ప్రకారం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుందని అధికార ప్రకటన తెలియజేసింది.

ఈ బిల్లును ఇదివరకే పార్లమెంటు సమావేశంలో లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

88 ఒలింపిక్స్‌లో లాభాల వెల్లువ

సియోల్, మార్చి 30:

క్రీడల ప్రోత్సాహం ప్రపంచ దేశాలు సమైక్యత ఆశయంగా నిర్వహించిన 1988 సియోల్ వేసవి ఒలింపిక్ క్రీడలు సియోల్ దేశానికి లాభాల వెల్లువను సంపాదించి పెట్టాయి. రికార్డు స్థాయిలో 497 మిలియన్ల అమెరికన్ డాలర్లు లాభంగా సియోల్ దేశానికి లభించాయి. 1984 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల లాభాలకన్నా ఈ మొత్తం రెండింతలకంటే ఎక్కువ అని ఒలింపిక్ కేంద్రాల నిర్వాహకులు వెల్లడించారు.

నవి ఒలింపిక్ క్రీడలు ముగిసిన వెంనే వెల్లడించిన లాభాల అంచనాలకు ప్రస్తుతం లెక్కగట్టిన లాభాలు 13 మిలియన్ డాలర్లు ఎక్కువ.

సియోల్ ఒలింపిక్ కమిటీ రద్దు కావడానికి వారంరోజుల ముందుగా ఇచ్చిందిన తుదినివేదికలో ఈవివరాలు తెలియజేసారు.

ఈ నివేదిక ప్రకారం, ఒలింపిక్ గ్రామ లోన్ పెట్టుబడి ఈ సియోల్ ఒలింపిక్స్ వల్ల 497 మిలియన్ డాలర్ల లాభం వచ్చింది. ఒలింపిక్ క్రీడలలో గత రికార్డులున్న 223మిలియన్ డాలర్లు 1984లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో లభించాయి.

సియోల్ తుది లెక్కలలో 987.5 మిలియన్ డాలర్లు ఆదాయంకాగా, నిధులు 847.5 మిలియన్ డాలర్లు. దీనివల్ల లాభం 139.8 మిలియన్ డాలర్లు మాత్రమే.

కాని అంతర్జాతీయ సాంప్రదాయాల ప్రకారం, ప్రస్తుతం. సాంఘిక, వ్యాపార సంఘాలు అందజేసిన 355.4 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఆదికార డాలర్స్‌షీట్‌లో చూపించలేదు. ఈ మొత్తాలన్నిటినీ కలుపుకుంటే సియోల్ ఒలింపిక్స్ ఆదాయం 1.33 బిలియన్ డాలర్లు. దీంలో లాభాలు 497 మిలియన్ డాలర్లకు చేరుతుంది అని అధికారులు తెలియజేశారు.

అయితే సియోల్ ఒలింపిక్స్‌వల్ల వాస్తవంగా లాభాలు వచ్చాయి. అనే విషయాన్ని విమర్శకులు అనుమానిస్తున్నారు. ఎందుకంటే స్టేడియంలో, రోడ్లు, ఇతర మార్గాలు తదితర సదుపాయాల నిర్మాణానికి విస్తరణకు ప్రభుత్వం ఇచ్చిన సుమారు 1.5 బిలియన్ డాలర్లను డాలర్స్‌షీట్‌లో చూపించలేదు.

1988 వేసవి క్రీడల నిర్వహణకు అనుమతి లభించకముందే దీర్ఘకాలిక పట్టణాభివృద్ధి పథకంలో భాగంగా ఎన్నో ముఖ్యమయిన పనులు ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వ అధికారులు అంటున్నారు.

లాభాలలో ఏ పనులు చేపట్టిన్న విషయం ఇంకా నిర్ణయం కాలేదనీ అధికారి దీనిలో అధికభాగాన్ని ప్రజల అభివృద్ధికే ఉపయోగిస్తారని చెప్పారు.

కోతుల కచేరి

తేజ్‌పూర్, మార్చి 30:

తేజ్‌పూర్‌లోని కేంద్రీయ విద్యాలయలో ఉన్న సంగీత విభాగంలో కొన్ని కోతులు ప్రవేశించి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించాయి.

తలుపువేసి ఉన్న గదిలో సుమారు రెండువందల కోతులు చేరి, ఒక్కసారిగా వాద్య కచేరి నిర్వహించాయి. దీనిలో బృందం ప్రేక్షకులు ... అయిందని అధికారులు తెలియజేశారు.

బోర్డు మెంబర్ జ్యోస్యం-హోమ

మద్రాసు, మార్చి 30:

ఢిల్లీలో జన్మించిన పామెళ్ళ బోర్డ్‌లో సభ్యుడిగా 'గ్రహ సంచలనం'పై వ్యాఖ్యానించేందుకు బ్రిటన్ విదేశాంగ, కామన్ వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ జాన్ మేజర్ ఆహ్వానించారు.

మద్రాసు జరిగిన ఒక ఇష్టాగోష్ఠి సమావేశంలోయి విషయం లేవనెత్తగా "తమిళనాడుపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు" అయిన మాటిగా మారాడానం చెప్పిన.

సాల్మన్‌కర్టిస్ సాబర్‌వర్సెస్ వైజెరేగిన వివాదం, మేనా మరాకు ప్రజ్ఞకు సమాధానం చెప్పి శ్రీ హోమ్ తన పుస్తకంపై వచ్చిన విమర్శలకు తమదీరలకను రక్షణ ఆర్థం చేసుకోగలమన్నారు రక్షణ జీవితంపై వచ్చ దెబ్బలను గూర్చి కూడా శ్రీహోమ్ వ్యాఖ్యానించ నిరాకరించారు.

ఉపాధ్యాయ పరిశోధకులకు ముఖ్యమైన పెలోషిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 30

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలకు చెందిన కళాశాల ఉపాధ్యాయులకు పైన్సు హ్యూమానిటీస్ రంగాలలో 1989-90 సంవత్సరానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్స్ కమీషన్ 50 ఫెలోషిప్పులను ఇస్తుంది.

వీటిలో ఎం. ఫిల్ కోర్సుకు సంవత్సరపు తక్కువ కాలపు ఫెలోషిపులు 30 అవార్డులను, పిహెచ్. డి. పట్టాకు దీర్ఘకాలిక ఫెలోషిప్ 3 సంవత్సరాలలో 20 అవార్డులు ఇస్తారు. పిహెచ్. డి. అవార్డును పనిచేస్తూ సంవత్సరకాలం పొడిగించుకునే అవకాశం వుంది.

పరిశోధన స్థలానికి 40 కి.మీ దూరంలో పనిచేసే ఉపాధ్యాయ పరిశోధకులకు 750 రూపాయల జీవన భత్యం ఇస్తారు. హ్యూమానిటీస్ సాంఘిక శాస్త్రాలు ఉపాధ్యాయులకు 5 వేల రూపాయల వార్షిక కంటింజన్సీ గ్రాంటును, పైన్సు ఉపాధ్యాయ పరిశోధకులకు 7 వేల 500 రూపాయల వార్షిక కంటింజన్సీ గ్రాంటును ఇస్తారు.

ఉగాది కవి సమ్మేళనం

కర్నూలు, మార్చి 30:

ఉగాది పండుగసందర్భంగా ఏప్రిల్ 6న కర్నూలు రోటరీ క్లబ్ వారు యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తారని శ్రీ రామలింగేశ్వర స్వామి చెప్పారు.

ఈ సమ్మేళనంలోపాల్గొనే ఎంపిక 25 సంవత్సరాల వయస్సులోపు వున్న యువకవి యువకులు ఏప్రిల్ 2లోగా తమ పేర్లను పంపాలని ఆయన అన్నారు.

(ని)

నల్గొండ ఎస్. ఇ. ఆఫీస్ ప్రారంభించరా?

నల్గొండ, మార్చి 30 :

నల్గొండ జిల్లాలో రహదారులకు సంబంధించి అన్ని పనులున్నప్పటికీ నల్గొండ జిల్లాలో విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయాన్ని ఎందుకు ప్రారంభించడంలేదో జిల్లా వైద్యులకు అర్థంకాని సమస్యగా మారింది.

ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు విసరికి విద్యుత్ శాఖామంత్రిగా పని చేసిన శ్రీ ఎం. నర్సింహులు రాష్ట్ర మంత్రివర్గంలో నెంబర్ 2గా పనిచేసిన శ్రీ కె. జానారెడ్డి కూడా నల్గొండ జిల్లాకు విద్యుత్ ఎస్.ఇ.కార్యాలయాన్ని సాధించలేకపోయారు. దీని అంతర్యం ప్రజలకు అర్థంకాకుండా పోయింది. ప్రతినిధులకు కూడా ప్రశ్నగా మిగిలింది.

ఈ కార్యాలయం కోసం నల్గొండ జిల్లా పరిషత్ 1984లో ఏకగ్రీవ తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించింది. ఇందుకొరకు అప్పటి నుంచి శాసనసభ్యులు శ్రీ నర్రా రాఘవరెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు.

మాజీ విద్యుత్‌శాఖ మంత్రులు శ్రీ పి. మహేంద్రనాథ్, శ్రీ నర్సింహులు యస్. ఇ. కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్న హామీలు, హామీలుగానే మిగిలి పోయాయి.

దీన్ని గురించి శాసన సభ్యులను, విద్యుత్ ఉద్యోగులను ప్రశ్నిస్తే ఇందులో రాజకీయ పరమయినవి కావాలి అంటున్నారు.

జిల్లాలో 80 వరకు సబ్‌స్టేషనులు 2 లక్షల వ్యవసాయ బావులకు కనెక్షనులు, విద్యుత్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయి.

తెలంగాణాలో ఎక్కడాలేని 220 కె.వి. సబ్‌స్టేషన్ మిర్యాలగూడెంలో ఉన్నది.

సమాజంలో మౌలిక మార్పుకే మాకృషి

(1వ పేజీ తరువాయి)

వేయాలనే ప్రయత్నం చేస్తున్నట్లు అయన తెలిపారు. పోలీసులు అనేక ప్రాంతాలలో చేస్తున్న హింసాకృత్యాలను ఆయన వివరించారు.

'సర్వం ఏకో నారాయణా'

బడ్జెట్ లీక్ అయిందనే వేదనతో 31మంది మంత్రులను నిరసనకరంగా తీసివేశారని, వైతిరంగా బాధ్యతవహిస్తే శ్రీ రామారావు కూడా రాజీనామాచేయాలికదా— అయిన రాజీనామా చేయడు— అయిన 'సర్వం ఏకోనారాయణ' అని శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు.

ప్రపంచంలో అనేకమంది నియంతల చరిత్రలను చదివామని, ఇలాంటి నియంతను చరిత్రలో కూడా చూడలేదని అయిన వ్యాఖ్యానిస్తుందగా తెలుగుదేశం సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఈ ప్రభుత్వం నిరంకుశంగావ్యవహరిస్తూ ప్రజలకు తీరనిద్రోహం చేస్తుందని, ప్రజలు త్వరలోనే బుద్ధిచెపుతారని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించారు.

సి.పి.ఐ పక్షనాయకుడు శ్రీ నర్రా రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెసు అనుసరిస్తున్నవిధంగానే తెలుగుదేశం అనుసరిస్తుందని అనుసరణ పరళిలో మార్పు రాకపోతే కాంగ్రెసుకు పట్టినగతే తెలుగుదేశంకు పడుతుందని వ్యాఖ్యానించారు.

బి. జె. పి పక్ష నాయకుడు శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఆదిలాబాదు జిల్లాలో ఆకలిచావులకు గురవుతున్న హరిజన, గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అయిన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొరతి భద్రతలను పరిరక్షించుటలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన తెలిపారు.

జనతాదళ్ పక్ష నాయకుడు శ్రీ సి. నర్సిరెడ్డి మాట్లాడుతూ పరిపాలన రక్షత లేనప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించలేను అన్న సత్యాన్ని ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు.

ఎన్నికల్లో గెలవగానే సరిపోదు— న్యాయంగా ప్రజలను పాలించాలని శ్రీరెడ్డి ముఖ్యమంత్రికి హితవు చెప్పారు.

రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా పనికి రానివాడు అనేక మంది మంత్రులుగా కొనసాగుతున్నారని అయిన అన్నారు.

యం.బి.యం సభ్యుడు శ్రీ రసూల్ ఖాన్ మాట్లాడుతూ ఉర్దూ భాషను తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలయెడల రాష్ట్ర ప్రభుత్వం విపక్షతను చూపుతుందని అయిన విమర్శించాడు. ఉర్దూ విశ్వవిద్యాలయం నెలకొల్పుతామని హామీ ఇచ్చారని. హామీలు హామీలుగానే మిగిలిపోయాయని అయిన చెప్పాడు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

స్టేట్‌రౌడీ - దేవి70
రాజేశ్వర్, నవరంగ్, గోకుల్, కోణార్క
సల్మా, సురేష్, మేనక
ప్రజాతీర్పు — సుదర్శన్ 35
బర్కాదత్త — సంధ్య35, నటరాజ్,
జ్యోతి (రామచంద్రాపురం)
శ్రీరామచంద్రుడు - సుదర్శన్70
దామ్మమాట బంగారు బాట— శాంతి
భలే దంపతులు — శ్రీనివాస
అత్తకుయముడుఅమ్మాయికిమొగుడు-
సంధ్య70, విమల్
సిందూరపువ్వు - తారకరామ
గుండమ్మ కథ - రాజధాని
బిల్లా రంగా - అంజలి
చదువుకున్న అమ్మాయిలు —
ద్వారకామాయి, మీరాడిల్స్
కలియుగపాండవులు - సుభాష్,
మనోహర్, మీరా. కోణార్క
ఉమెన్స్‌హాస్టల్ — సప్తగిరి
పసివాడిప్రాణం — దీపక్
మంగమ్మశపథం — వెంకటేశ
అగ్గిపిడుగు— ఓడియన్, రామచంద్ర,
వెంకటాద్రి
మృత్యుమంతకుడు - సుప్త
పులిబెబ్బులి — శ్రీనివాస (ఉప్పల్)

హిందీ

కర్జ్‌కి జంగ్—మహేశ్వరి, అజంతా,
ఖ్యామ్, లత, రామా, కమల్
హమ్‌ఇంతెజార్ కరేంగే— జమ్మల్,
మంజు, తిరుమల, మహ
ఇన్సానియత్‌కెదుష్మన్ — పాలస్
పాతాళభైరవి - దిల్‌షాద్
గురుదక్షిణ - పరమేశ్వరి
దర్మాత్మ - రాజాడిల్క్స్,
పద్మావతి
పాంచ్‌పాలాది — అర్జున్
గుడు — సత్య
బైర్ కానూనీ - రామకృష్ణ35,
నటరాజ్, అరాధన, యాదగిరి
కహోహై కానూన్ — సప్న
హత్యార్ - రామకృష్ణ 70,
రామమంద్ర
కయామదోసే కయామదోర్ తక్
శ్రీరమణ
తేజా

కోర్టు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
హైదరాబాదు

S. A. No. 422 of 1984

షేక్ మహమ్మద్ సాహెబ్ - వాది
తుమ్మలెట్టి వెంకటేశ్వర్లు S/o వెంకటరామయ్య, బద్వేలు, కడపజిల్లా లేదా సోమశిల ప్రాజెక్టు, అళ్ళకూడు, నెల్లూరు జిల్లా. పై నెంబరు సెకండ్ అప్పీలులో రెస్పాండెంటు (ప్రతివాది) అయిన మీకు తెలియజేయునదేమనగా హైకోర్టుపై నెంబరు అప్పీలు లో మీకేమైన వాదనవున్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15రోజులలోగా హైకోర్టులోస్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారాగాని హాజరు కావలెను. లేక ఎడల మీ పరోక్షంలో అప్పీలు తీర్మానింపబడును.

[సం] ఆర్. సుబ్బారావు
వారి తరపు అడ్వకేటు
3-4-005/A, బర్కత్‌పురా,
హైదరాబాద్

పనులుచేయించుకొన్నా రేగాని - డబ్బులు ఇవ్వలేదు

ఆదోని, మార్చి 30 :

1989మార్చి యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు ఈనెల 21తేదీన ముగిశాయి. పరీక్షల విధులకు హాజరైన అసిస్టెంటు సూపరింటెండెంట్లకు తీరని అశాభంగమైంది. పరీక్షలవగానే డ్యూటీకి హాజరైనవారికి రెమ్యూనరేషన్, ఇతర ప్రాంతాలనుంచి వచ్చినవారికి రెమ్యూనరేషన్‌తోపాటు టి.ఏ, డి.ఏలు ఇస్తారని ఆశించారు. కాని చీఫ్ సూపరింటెండెంట్లు వారికి మొండి చేయి చూపించినట్లు తెలిసింది. చీఫ్ సూపరింటెండెంటు, ఇన్విజిలేటర్లు, క్లర్కులు ఇతర సిబ్బంది తరగతి సిబ్బందికి ఇవ్వవలసిన డబ్బు జిల్లా విద్యాశాఖాధికారి పంపినట్లు తెలిసింది. ఈ నెల 22వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారినుండి డబ్బు డి.డి రూపంగా పంపడం జరిగింది. అయితే పంపిన డబ్బు తొత్తిగా చాలదంలేదని చీఫ్ సూపరింటెండెంట్లు వాపోతున్నారు. అదేనిలో 9పరీక్ష కేంద్రాలున్నాయి. కాని డి.ఈ.వో పంపినడబ్బు ఏ కేంద్రానికికూడా సరిపోవడం లేదు. పైగా పరీక్షల నిర్వహణకు కావలసిన సరంజామా నేకరణకుకూడా డబ్బులేదని తెలిపింది.

డి.ఈ.వో పంపిన డబ్బు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్ల రెమ్యూనరేషన్‌కు సరిపోవడంలేదు. పైగా ఎవరెవరికి ఎంత చెల్లించాలో, పాతరేట్లు చెల్లించాలా? కొత్తరేట్లు చెల్లించాలో తెలుపలేదు టి.ఏ, డి.ఏ.లలో కొంత కోత విధింపడం జరిగింది. అయితే ఎవరెవరికి ఎంత కోతవిధించారో, ఎవరికి ఎంత చెల్లించారో అధికారులు తెలుపలేదని చీఫ్ సూపరింటెండెంట్లు అంటున్నారు. స్థానిక ఉపాధ్యాయులు వేరు ప్రాంతాలకు ఇన్విజిలేషన్ డ్యూటీకి పోవడానికి డబ్బులు (ప్రయాణపు ఖర్చులు) పెట్టుకొనిపోయారు. ఆఖరి రోజున ఇన్విజిలేటర్లకు డబ్బు ఇస్తారని ఆశించారు. కాని ఇవ్వలేదు. మాతో వెట్టిచాకిరి చేయించుకొన్నారు. కాని డబ్బు ఇవ్వలేదని ఉపాధ్యాయులు వాపోయారు. అంతేకాక మార్చి 87, 88లో జరిగిన పబ్లిక్ పరీక్షలకు పంపించిన టి.ఏ, డి.ఏలుకూడా ఇంతవరకు రాలేదని కొందరు తెలిపారు. వెంటనే డబ్బుపంపాలని వారు కోరారు. (కం)

అదోని పట్టణంలో చోరుల నివారణకుగాను పాగింగ్ మెషిన్ ద్వారా పొగను వదిలే కార్యక్రమానికి స్విచ్ ఆన్ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ శ్రీ టి.దేవదాసు చిత్రంలో కమీషనర్ శ్రీ ఆంజనేయులు హెల్త్ ఆఫీసర్ శ్రీ కె. ఎస్.పంటయ్య ఉన్నారు.

రు. 90కోట్లతో పోలీసులకు గృహనిర్మాణం

మిర్యాలగూడ, మార్చి 30 :

రాష్ట్రంలో ఈ సంవత్సరం చివరికి వరకు పోలీసుల కోసం రూ. 90కోట్ల వ్యయంతో 10 వేల పక్కా ఇళ్ళను నిర్మించనున్నట్లు హోం మంత్రి శ్రీ ఎ. మాధవరెడ్డి తెలిపాడు.

మిర్యాలగూడలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ నిర్మించిన 50 గృహాల సముదాయాన్ని మంత్రి ప్రారంభించి పై విధంగా అన్నాడు.

మిర్యాలగూడలో నిర్మించిన గృహాలకు రూ. 21 లక్షలు ఖర్చు అయినట్లు ఆయన చెప్పాడు. రాష్ట్రంలో 6 వేల ఇండ్లు పూర్తి అయినాయని 4 వేల ఇళ్ళు నిర్మించవలసివుందని ఆయన తెలిపాడు.

ఇటీవల పిరంగిపురంలో నిర్మించిన పోలీసు గృహం నాణ్యత లోపించడం వలన పంబంధిత అధికార్లను సస్పెండ్ చేసినట్లు మంత్రి చెప్పాడు.

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను పటిష్టపరుస్తామని, ఇందులో భాగంగానే మండలానికో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నాడు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత వుందని ఆకొరతతీర్చే ఆలోచన వుందని ఆయన తెలిపాడు.

ఈ సమావేశానికి హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రామోహన్ రావు అధ్యక్షత వహించాడు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. రాధాకృష్ణ మూర్తి కోదాడ శాసనసభ్యుడు శ్రీ వి.చంద్రారావు, సూర్యాపేట శాసనసభ్యుడు శ్రీసుందర్ రావు, మిర్యాలగూడ శాసన సభ్యుడు శ్రీలక్ష్మీనారాయణ, డి.ఐ.జి శ్రీరామలు నల్గొండ ఎస్. పి. శ్రీ జయచంద్ర పాల్గొన్నారు.

పురపాలక సంఘము
నంద్యాల

టెండరు నోటీసు

నెం. 20/88-99 తేది 21-3-89

నంద్యాల పట్టణంలో పనుల అంచనా మొత్తం రూ. 1.15లక్షల రూపాయలతో కాలువలు పైప్‌లైన్స్ మొదలగు పనులకుగాను తేది 13-4-89 సాయంత్రము 4-00గంటకు మునిసిపల్ కమీషనర్ గారిచే గాని వారిచే అనుమతి పొందబడిన మరియొకరిచేగాని టెండర్లు స్వీకరించి అదే దినము సాయంత్రము 4-30గంటకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షంలో తెరవబడును. షెడ్యూలు యొక్క ఖరీదును తేది 6-4-89వరకు మునిసిపల్ ట్రెజరీ యందు చెల్లించవచ్చును. టెండరు డిపాజిట్లు అంచనాపై 2½ శాతము చొప్పున తేది 12-4-89న గాని, అంతకుముందు గాని చెల్లించవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదును యం.ఇ.లు గాను, డ్రాఫ్టులు ద్వారాగాని అంగీకరించవచ్చు. టెండరు షెడ్యూలును పోస్టుద్వారా పంపబడును. ఇతర వివరములను కార్యాలయము పనిచేయు సమయములందు తెలుసుకొనవచ్చును. టెండర్లు ఏ కారణము చూపకయే నిరాకరించుట గాని, అంగీకరించుటకు గాని కౌన్సిలు వారికి పూర్తి అధికారము కలదు.

[సం] బి. రామన్న
కమీషనరు
నంద్యాల మునిసిపాలిటీ

ఉప్పల్ కలాన్ పురపాలక సంఘ కార్యాలయము

ఉప్పల్ కలాన్ : రంగారెడ్డి జిల్లా

టెండరు నోటీసు నెం. 858E/89 తేది : 21-3-89
టెలిఫోన్ : 851893

టెండరు నోటీసు

ఈ దిగువ చూపబడిన పనుల కొరకు రిజిష్టరు కాంట్రాక్టరు నుండి శీల సమానాలో సీలుచేయబడిన టెండర్లు కమీషనర్, ఉప్పల్ కలాన్ పురపాలక సంఘము వారిచే 21.4.89 సా. 3గం. వరకు పురపాలక సంఘము ఉప్పల్ కలాన్ కార్యాలయములో స్వీకరించబడును. మరియు అదేరోజు తమ కార్యాలయములో సా. 4.00 గం.లకు తెరవబడును. ఈ విషయంలో టెండరుదార్లు ప్రతివారికి చూపబడిన దరావత్తును ఉప్పల్ కలాన్ పురపాలక సంఘము కార్యాలయములో కట్టవలెను, సంబంధిత రసీదులు లిఖిత పూర్వకమైన దరఖాస్తును తేది : 13.4.89 లోగా ఆఫీసులో ఇవ్వగలరు. మరియు తేది 20.4.89 వరకు కార్యాలయము పనివేళలయందు టెండరు పాక్యు మెంట్లు ఇవ్వబడును. ప్రతి షెడ్యూల్డు ధర ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు.

1) పురపాలక సంఘ శాఖలో [illegible] చేసిన షెడ్యూల్డు ధర ఎట్టి పరిస్థితిలో తిరిగి ఇవ్వబడదు.
2) టెండరు స్వీకరించుట నిర్వహించుట [illegible] వంటి తేదీని. ఏ కారణం చేతనైనా సర్వసాధారణ[illegible] ఎల్లప్పుడు స్వీకరించబడును.
3) [illegible] టెండర్లు తెరువబడును.
4) ఏ కారణము లేకుండా ఒకటి లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు కమీషనరుకు అధికారము గలదు.
5) ప్రతి పనికైనా సవరించినట్లు ప్రతి టెండరు పురపాలక సంఘము, ఉప్పల్ కలాన్‌కాలో ఇ.ఎం.డి. చెల్లింపబడిన రసీదుతో జత పర్చండి. అట్లనియెడల టెండరు పరిశీలించబడదు.
6) రేటులన్నియు అంకెలలో మరియు అక్షరాలలో రూపాయలు, పైసలు స్పష్టముగా వ్రాయబడి ఉండి.
7) ప్రతి పనికైనా పేర్కొన్న ఇ.ఎం.డి. కట్టిన రసీదు లేదా డిమాండ్ డ్రాఫ్టు జతపరిచి.
8) పురపాలక సమితిచే రిజిస్ట్రేషన్ గావించబడిన ప్రతిని విధిగా సమర్పించవలె
9) నిరుద్యోగ ఆసిడ్లు మరియు వడ్డెర లేబర్ కాంట్రాక్టు సొసైటీ వారు ఇ.యం.డి రసీదును టెండరు వెంబడి జతపరచవలెను.

క్రమ సంఖ్య	పనుల పేరు	అంచనా విలువ రూ.లు	టెండరు షెడ్యూల్ ధర రూ.లు	ఇ.ఎం.డి. 2½శాతము రూ.లు	కంట్రాక్టర్ స్వభావం	పని పూర్తి చేయు కాలము
1	2	3	4	5	6	7
1)	రామ పూర్ వార్డు. 23 గజేటగరులో స్థలంయున్న మకి కాలువ గ్రామ వేంద్ర స్వామిగుడిదగ్గర ంది ఇ. నం. .4 - 30/9 కు స్ట్రార్మ్ వాటర్ డ్రైన్ రి ం చు ట రించి.	3,15.000	52.50	7.875	K2	(6)ఆరు నెలలు
	వార్డు నం. 14 లోని లక్ష్మీనారాయణ కాలనీ మందు గ్రావెల్ రచుటగురించి.	20.000	52.50	500	K2	(2)రెండు నెలలు
3)	ఉప్పల్ పురపాలక సంఘము పరిధిలోని చిలుకనగరు-I (నయాగడ)లో ఇ.ఐ. పైపులైను క్రింద రోడ్లు మరియు డ్రైనులు నిర్మించుట.	2.00.000	52.50	5.000	K2	(4)నాలుగు నెలలు

ఇన్-చార్జి కమీషనరు
పురపాలక సంఘము, ఉప్పల్ కలాన్
రంగారెడ్డి జిల్లా

Printed and Published for Nageshwara Rao, Estates Ltd., by S. Nageshwara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Chief Editor: S. Radhakrishna, Phones: Business: 68092, Editorial: 68037

సుదీర్ వ్యతిరేక ప్రచారం: కాంగ్రెసు నాయకుల నిరసన

హైదరాబాదు, మార్చి 30 :

రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సుదీర్‌కుమార్ నాయకత్వం వ్యతిరేకిస్తూ రిక్షాలు రాయబారాలు నడపడం నిరసిస్తూ బాలానగర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. శివాజి, కుకట్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ సంఘం కోశాధికారి శ్రీ ఎం. చంద్రగౌడ్, కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘం వి. సి. విభాగం అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కోన నాగేశ్వరరావు, ఇంకా శ్రీ పి. కిశోర్, శ్రీ వెంకట్రామయ్య ఒక ప్రకటన చేశారు.

"శ్రీ సుదీర్ కుమార్ కార్యదక్షులు, ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించారు. ఇది చూచి ఓర్వలేని వారు సాగించే కుటిల ప్రయత్నాలను ఖండిస్తున్నాము. వారిపై క్రీమ్రవర్యులు గైకొనాలని, ఎ.ఐ.సి.సి.కి శ్రీ రాజీవ్ గాంధీకి విజ్ఞప్తి చేస్తున్నాము. శ్రీ సుదీర్‌ను, శ్రీ జనార్దనరెడ్డిని తొలగించాలని కోరుతూ ఢిల్లీయాత్రలు సాగించడం సరైనదికాదు. పైగా క్రమశిక్షణారాహిత్యం కూడా" అని విశదీంచారు.

మచిలీపట్టణంలో పండిపవర్‌బెయిల్ పై వున్న వంగవీటి చలపతిరావు,వారి అనుచరవర్గాన్ని హత్య చేయడానికి గూండాలు సంచరిస్తున్నట్లు వెలువడిన వార్తలపట్ల వారు తమ ఆందోళన వెల్లడించారు, వారి కుట్రలు పరిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. టెలిగ్రాం ద్వారా యీ విషయాన్ని ముఖ్యమంత్రికి, ప్రధాన మంత్రికి, గవర్నరుకు తెలియజేశారు.

కోసిగిలో నిర్మించిన కొత్త మురుగుకాలువ ద్వారా నీరు ముందుకు ప్రవహించక ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్గంధం వ్యాపిస్తుందని ప్రజలు ఆరోపించిన కొత్తమురుగుకాలువ.

ఆదాయం ఉన్నా — పారిశుధ్యం సున్నా

ఆదోని, మార్చి 30 :

కోసిగి (ఆదోని డివిజన్) పంచాయతీకి లక్షల ఆదాయం ఉన్నా పారిశుధ్యం చాలా హీనంగా ఉందని, నీధులలో నివసించడం దుర్లభమైందని ప్రజా సంక్షేమ సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. ఉమాకాంత్‌తోపాటు 37 మంది కర్నూలు జిల్లా ఆరోగ్యశాఖాధికారికి మహజరు పంపారు. గ్రామంలో ఎక్కడ చూసినా పెంట దిబ్బలు, గుంతలు, మరుగునీటిలో దుర్గంధం వ్యాపించిందని వారు అరోపించారు.

ఇటీవల కొత్తగా నిర్మించిన మురుగు కాలువ సరిగా నిర్మించక పోవడంలో నీరంతా ఎక్కడికక్కడ నిలిచి పోయి కంపులో రాత్రి దోమల బాధలో ప్రజలు అవస్థపడుతున్నారని అన్నారు. ఈ కాలువ నిర్మించుటలో కోసిగి మేస్త్రీ సుంకయ్య, కాంట్రాక్టరు తమ ఇష్టానుసారంగా కాలువలు త్రవ్వారని, కాంక్రీటు చేయనవుడు శ్రీ పులిగట్టు రామయ్య, శ్రీ ఎస్. ఉమాకాంత్ పని సరిగా చేయించడం లేదని తెల్పినా, లెక్కచేయక తమ ఇష్టానుసారంగా కాలువ నిర్మించారని వారు అరోపించారు.

క్రిష్ణం హనుమంతయ్యవాట్టి ఇంటి నుండి వచ్చు మురికి నీరు కాలువలో స్టేషన్ రోడ్డుపై పోవువారికి దుర్వాసనలో ఇబ్బందిగా వుంటోందని, మరుగు నీరు అధికారయ్య పాఠశాల కాంపౌండులో పోలు నిలుపు తుండటం వలన ప్రక్కనే వున్న మంచి నీటి బావిని కూడా పూడ్చి వేసినట్లు వారు పేర్కొన్నారు. ఆరోగ్య అధికారి గ్రామాన్ని దర్శించి ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. (కం)

జిల్లెలగూడా విద్యార్థుల పాట్లు

హైదరాబాదు, మార్చి 30 :

పహాడీషరీఫ్ మండలంలోని జిల్లెలగూడ గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని జిల్లెలగూడ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, మలక్‌పేట ఏరియా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఆర్. గోపాల్ ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

పాఠశాలలో ఎస్.సి.ఎస్.టి.. బి.సి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉచిత పుస్తకాలు నేటివరకు పంపిణీ చేయలేదని, ప్రైవేట్ పాఠశాలల్లో సైతం పుస్తకాల పంపిణీ జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో మరవడం నేరమా అని ఆయన ప్రశ్నించారు.

జిల్లెలగూడా గ్రామానికి ప్రస్తుతం పాఠశాలకొరకే కాపుంటా కాలేజీకి సరిపడి స్థలంఉన్నాగాని కేవలం మూడు గదులుమాత్రమే ఉన్నాయని, ఆయన ఆరోపించారు.

ఈ పాఠశాలలో మొత్తం 567 మందివిద్యార్థులుంటే రూములు మాత్రం మూడేఉన్నాయని, పాఠశాలకు పట్టా ప్రహరీగోడలేకపోవడంవల్ల స్కూల్‌పక్కాన్లలయిన వి.సి.ఆర్, టి.సి.సి.లు దొంగలెత్తుతాయని, ప్రహరీగోడ లేకపోవడంవల్ల పాఠశాల ఆవరణలోకి జంతువులుసైతం ప్రవేశిస్తున్నాయని ఆయన అన్నారు.

ఈ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులులేరని వెంటనే ఆవరేషన్ బ్లాక్‌బోర్డు పథకంక్రింద ప్రహరీగోడ, అవసరంగా గదులను, క్రొత్త ఉపాధ్యాయులను వెంటనే మంజూరీ చేయాలని లేనట్లయితే అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని శ్రీ గోపాల్ ఒక ప్రకటనలో హెచ్చరించాడు.

ఆనందనగర్‌వద్ద బస్సులు ఆగడంలేదు

హైదరాబాదు, మార్చి 30 :

మలక్‌పేట ఆనందనగర్ కాలనీ వద్ద 'రిక్వెస్ట్‌స్టాప్' ఉన్నా బస్సులు ఆపడంలేదని. అంతేగాక ఈ బస్ స్టేజీ దగ్గర బస్ షెల్టర్‌లేదని దీనివల్ల ప్రయాణీకులు రోడ్లపై నిలబడి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్బర్ బాగ్ రిజెక్ట్ అధ్యక్షులుగా కే.వి. కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.

వెంటనే ఈ స్టాప్‌దగ్గర ప్రతిబస్సు ఆపించడానికి బస్ షెల్టర్ నిర్మాణానికి అధికారులు చర్యలుతీసుకోవాలని లేనట్లయితే వి.జె.సి అధ్వర్యంలో ఈ స్టాప్‌వద్ద రాస్తారోకో దర్నాలు చేస్తామని ఆయన హెచ్చరించాడు. (కం)

సేకరించిన భూములకు పరిహారం చెల్లించాలి

ఆదోని, మార్చి 30 :

పేదలకు, బలహీనవర్గాలవారికి శాశ్వత గృహవసతి కల్పించు నిమిత్తం కొన్ని గ్రామాలలో ప్రభుత్వం భూమి సేకరించడం జరిగిందని, కాని భూమియజమానులకు ఇంతవరకు పరిహారం చెల్లించడం జరుగలేదు. పట్టా లిచ్చి సుమారు ఒకటిన్నర సంవత్సరాలు అయిందని, వెంటనే పరిహారం చెల్లించాలని అమె జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఉప్పరహాళ గ్రామంలో హరిజనులకుగాను 60ఇండ్లు కేటాయించడం జరిగింది. బలహీనవర్గాల లబ్ధిదారులు రూ. 301చెల్లించారని,కాని అధికారులు గ్రామానికి పక్కనే రోడ్డు సౌకర్యం లేని కారణంతో శాశ్వత గృహనిర్మాణ పథకం రద్దుచేయడం జరిగిందని మండలాధ్యక్షురాలు శ్రీమతి పార్వతమ్మ అందోళన వెలిబుచ్చారు. కౌతాళంలో 60ఇండ్లు (30 బి.సి.లకు, 30యస్.సి.లకు) కేటాయించారని, ఈ పంచత్సరం 20ఇండ్లు బి.సిలకు ఇవ్వడం జరుగుతుందని అమె అన్నారు. కౌతాళం మండలంలోని అనేక గ్రామాలలో బలహీనవర్గాలవారు (దాపురం గ్రామస్థులు) తమ వంతు డబ్బు రూ. 301 చెల్లించడం జరిగిందని, కాని ఇండ్లు మంజూరుచేసినా లబ్ధిదారులకు ఏ విధమైన లాభం కలుగలేదని వెంటనే గృహసౌకర్యం కల్గించాలని అమె కోరారు.

మండలంలోని కుంటన హాళ గ్రామంలో సుమారు 109 ఇండ్లు కట్టారని, కాని లబ్ధిదారులు ఇండ్లలో చేరక ముందే పేక ముక్కలవలె కూలి పోయాయని, వాటిని పట్టించుకొనే నాధుడు లేడని మండల టి. డి. సి. అధ్యక్షులు శ్రీ మరేగౌడు తెలిపాడు. ఇండ్లు కట్టి (1983-84) సుమారు 5 సంవత్సరాలైనా పడిపోయిన ఇండ్ల మరమ్మతులు చేపట్టడం జరుగలేదని, కర్నూలు జిల్లా కలెక్టరు కూడాచూ కారని, త్వరలో ఇండ్లు పాడయోగ్యం చేయాలని శ్రీ మరేగౌడు కోరాడు.

మండలం లోని గోనులదొడ్డిలో 23, గుదికంటాలియందు 22 ఇండ్లు మొత్తం 45 ఇండ్లు ఎస్. సి, బి. సిలకు నిర్మించడం జరిగిందని కౌతాళం ఎం. సి. పి. అధ్యక్షురాలు శ్రీమతి జి. పార్వతమ్మ తెలిపాడు. మండలంలోని ముఖ్యమైన రోడ్ల రిపేరీకిగాను తగినంత నిధులు విడుదల చేయాలని, రోడ్లు సరిగా లేనందున ఇంతవరకు 17 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని శ్రీ మరేగౌడు తెలిపాడు.

పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టతకు కృషి

ఆదిలాబాద్, మార్చి 30 :

దేశంలోని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచి గ్రామీణ వికాసం జరపాలనే ఉద్దేశ్యంతో పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రధాని శ్రీరాజీవ్ గాంధి సంకల్పించుకున్నారని పినిసి అధ్యక్షులు శ్రీనేదురుమల్లి జనార్దన రెడ్డి అన్నారు. గత శుక్రవారం నాడు ఆదిలాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగించాడు.

దేశంలో ప్రజాస్వామ్య విలువలను సుస్థిరం చేసి వాటి పునాదులు గట్టి పరచాలనే ఉద్దేశ్యంతో అనాటి ప్రధాని శ్రీజవాహర్‌లాల్ నెహ్రూ కృషి చేశారని ఆయన ఈసందర్భంగా అన్నారు.

దేశప్రగతికై రాజీవ్‌గాంధి చేస్తున్న అలోచన పరళిని బలపరచి, దేశభవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత యువకులపైనే ఉందని ఆయన అన్నారు.

ఈసభకు ఆదిలాబాద్ సర్పంచ్ శ్రీ పి. పాండురంగయ్య అధ్యక్షత వహించాడు. ఈసమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయస్. సర్పింహులుగౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీవి. శివకుమార్, లక్ష్మీనారాయణలు కూడా పాల్గొన్నారు.

హరిజన సర్పంచ్ ఆస్తికి నష్టం

నిర్మల్, మార్చి 30 :

అదిలాబాద్ జిల్లా కుంటాల మండలం తుంటి గ్రామ సర్పంచ్ హరిజనుడైన శ్రీ దేవన్నకు చెందిన ఆస్తిని దగ్ధం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్యకర్తలు సర్పాపూర్ పోలీసు స్టేషన్ ముందు లైకాయింపు జరిపారు. తుంటిగ్రామంలో అగ్ర వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ వాడు హరిజన సర్పంచ్ పై కక్ష గట్టి ఈనెల 8,9 తేదీలలో వరుసగా దాడి చేశారని ఆరోపించాడు. పోలీసు స్టేషన్ ముందు లైకాయించిన వారిలో పినిసి కార్యదర్శి శ్రీ వి. హన్మంతరావు పెద్దపల్లి మాజీ ఎం.ఎల్.ఎ. ప్రకాశరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ. లీం రెడ్డి తదితరులున్నారు.

హరిజన సర్పంచ్ దేవన్న పై అగ్ర కులాల వారు దాడి చేయడం అన్యాయమని నిందితులను అరెస్ట్ చేయాలని నిర్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీ నీలకంఠేశ్వర్ పలహాదాడు శ్రీ యస్. రాజేశ్వర్ ఒక ప్రకటనలో కోరారు.

అటవీశాఖ

అటవీశాఖ పరిధిలోని [illegible] గ్రామాలలో మగ్గాలపై ఆధారపడి చేనేత కార్మికులు జీవిస్తున్నారని. ప్రభుత్వం వారిని ఆదుకోక పోవడంలో చాలమంది బోలాపూర్ తదితర ప్రాంతాలకు వలస పోయారని, ఉన్నవాడు ఉపాధి కోల్పోయారని వారిని ఆదుకొని ఉద్ధరించవలసిన అగత్యం ఉందని శ్రీ మరేగౌడు అన్నాడు. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఫ్లయింగ్ స్క్వాడ్ [శాండిల్ వుడ్] డివిజన్ వారి కార్యాలయం
పీలేరు

F.S.D.(P)D.O.R. 97/87-88 అప్ పీలేట్ స్క్వాడ్ రేంజ్

నోటిఫికేషన్

231 కేజీల బరువైన 11 ఎర్ర చందనం దుంగలను ఏ విధమైన పర్మిట్ పొందకుండా అక్రమంగా రవాణా చేస్తుండగా చిత్తూరు జిల్లా రొంపిచెర్ల క్రాస్‌రోడ్స్ సమీపంలో 6-1-88 తేదీనాడు అటవీసిబ్బందికి పట్టుబడిన కారు A.T.C. 6962 స్వాధీనపర్చుకోబడింది.

పైన చెప్పిన కారు A.T.C. 6962 1969 ఆంధ్రప్రదేశ్ మంచి గంధం మరియు ఎర్ర చందనం కర్ర రవాణా నిబంధనలులోని నిబంధన-3ను అతిక్రమించి అటవీ నేరానికి పాల్పడింది. అంతేకాకుండా దీనికి లైసెన్సుదారులు లేనందువల్ల పరకు కారు A.T.C. 6962లో పాటు 231 కేజీల బరువుగల 11 ఎర్ర చందనం దుంగలను 1967 ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టంలోని 44(2) సెక్షన్ క్రింద ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసిందిగా అతరైజ్‌డ్ ఆఫీసర్ మరియు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ఫ్లయింగ్ స్క్వాడ్ (శాండిల్ వుడ్) డివిజన్, పీలేరుచే 20-3-1989 నాడు ఉత్తర్వు చేసినాడు.

అందువల్ల పీలేరు రేంజ్‌కి చెందిన యీ కార్యాలయం రికవరెన్సు F.S.D.(P)D.O.R. 97/87-88 తేది 20-3-1989 ప్రకారం జారీచేసిన ఉత్తర్వులు ప్రతిగా జిల్లాకోర్టు, చిత్తూరునందు వార్తా పత్రికలలో యీ ప్రకటన వెలువడిన తేదినుండి 30రోజుల లోగా అప్పీల్ చేసుకోవలసిందిగా కారు A.T.C. 6962కు సంబంధించిన వ్యక్తులకు తెలుపడమైనది.

పి.వి. రమణారెడ్డి
A/o డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్
ఫ్లయింగ్ స్క్వాడ్ (S.W.) డివిజన్
పీలేరు

తెలుగు సమాచారం : Ro. No. 217/Adl/C2/88

తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావు



అదోని మునిసిపల్ చేర్మన్ శ్రీ టి. దేవదాస్

కర్నూలు తె.దే. పార్టీ కార్యకర్త శ్రీ కే.మీనాక్షి నాయుడు

అభినందనలు

తెలుగుదేశంపార్టీ అధినేత, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ యన్.టి. రామారావు నాయకత్వాన అదోని మునిసిపల్ చేర్మను శ్రీ టి. దేవదాస్ పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణాభివృద్ధికి, పార్టీ శ్రేయస్సుకు కృషిచేసిన సోదరుడు శ్రీ టి. దేవదాస్‌కు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి శ్రీ కే. మీనాక్షినాయుడు అభినందనలు తెలిపారు. పార్టీ శ్రేయస్సు కొరకు "అన్నగారి" అడుగుజాడలలో నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు.

7వరకు సాగుకు నీరు విడుదల

(1వ పేజీ తరువాయి)

దని ఈ సంఘం సమగ్రమైన నివేదిక ఇస్తే అక్రమాలు జరగకుండా చూడ వలసిందిగా కర్ణాటక కేంద్ర ప్రభుత్వాలను కోరడం జరుగు తుందని ఆయన తెలిపారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావు (టిడిపి) ఏప్రిల్ 10వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నీరు వదలక పోతే చేలాది ఎకరాల పంటలకు నష్టం వాటిల్లు తుందని అన్నారు.

శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతం రూములకు ఏప్రిల్ 15వ తేదీ వరకు నీరు వదలాలని 15రోజుల పాటు నీరు ఇచ్చి ఆ తరువాత కాలువలకు మరమ్మత్తులు చేయ వచ్చునని ఆయన అన్నారు.

శ్రీ మహ్మద్‌ఖాన్ (కాం) నాగార్జున సాగర్ కుడికాలువ ఆయకట్టు ప్రాంతానికి మార్చి 30వతేదీలో నీరు సరఫరా అని చేయటం వల్ల రైతులు అందోళన చెందుతున్నారని అన్నారు.

దీనివల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గి పోతున్నదని ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఏప్రిల్ మాసాంతం వరకు నీరును అందించాలని కోరారు.

శ్రీ కె.అచెన్న (తెదే) నాగార్జున కుడికాలువ క్రింద 70కోట్లరూపాయల విలువగల పేడకెసగ మిర్చి పంటలు రైతులుపేసారని అన్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కాం) కె.సి. కెనాల్‌లో నీరులేదనే విషయం ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉన్నదని ప్రస్తుతం ఉన్న పంటలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదించి కొన్ని టి.ఎం.సి.ల నీరును అర్.డి.సి. కెనాల్‌కు సరఫరా చేయాలని కోరారు.

శ్రీ సి. హెచ్. జయరాం దాబు (కాం) రాష్ట్ర ప్రభుత్వం కె. జి. కెండురూపాయలవియ్యం పథకం ద్వారా 200 కోట్ల రూపాయలు ఇచ్చు చేస్తున్నదని దీనిలో కొంత మేరకు నీటి పారుదలకు ఇచ్చు చేస్తే వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయని కె. జి. విన్యం రూపాయకే క్లుప్తపరచగా చేయ వచ్చునని అన్నారు.

రిజర్వాయర్లలో నీరు తగ్గిపోవడం వల్ల విద్యుత్ ఉత్పాదన కూడా తగ్గిపోతున్నదని వ్యవసాయదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఏప్రిల్ 15 వరకు నీరును సరఫరా చేయాలని ఆయన కోరారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి(కాం) కర్ణాటక రాష్ట్రం అక్రమంగా వినియోగిస్తున్న ఉభయ రాష్ట్రాల జలాల విషయం ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు కర్ణాటక ప్రభుత్వం దృష్టిని నిరోధించాలని అన్నారు.

శ్రీ ఎం. రాగారెడ్డి(కాం) పోచం ప్రాజెక్టు క్రింద కరీంనగర్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని నీటి సరఫరా తేదీని పొడిగించాలని కోరారు

హర్యానా మంత్రి వర్గ విస్తరణ

చండీఘర్, మార్చి 30:

హర్యానా మంత్రివర్గాన్ని గురువారం విస్తరించారు. శ్రీ దేవీలాల్ తన మంత్రి వర్గంలో 5గురిని క్రొత్తగా మంత్రులుగా నియమించారు. వీరిలో ముగ్గురు కాబినెట్ స్థాయి మంత్రులు.

రాష్ట్రపతిభవన్‌లో గురువారం సుదర్శన్ పీరినేత పదవీ స్వీకార ప్రమాణాలు చేయించారు.

ముగ్గురు కేబినెట్ మంత్రుల్లో హర్యానా లోక్‌దళ్ అధ్యక్షుడు డాక్టర్ మంగళ్‌సేన్, జనతాదళ్ ఉప్పుడు, ముఖ్యమంత్రి తమ్ముడు శ్రీ రంజిత్‌సింగ్, మరో జనతాదళ్ నాయకుడు శ్రీ మన్‌సింగ్ ఉన్నారు. సహాయ మంత్రులుగా శ్రీ హసన్ మహ్మద్, శ్రీ మన్‌పూ సింగ్ పదవీ బాధ్యతలు చేపట్టారు.



యు.పి.లో దళ్ పదవులకై కుమ్ములాట

లక్నో, మార్చి 30:

ఉత్తరప్రదేశ్ జనతాదళ్ కార్యవర్గ సభ్యులుగా ఎవరు నియమితులవుతారన్న విషయమై అక్కడి రాజకీయ వర్గాలు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నాయి. కేంద్రనాయకత్వం అందరినీ సంతృప్తి పరచే విధానం అవలంబించేలా కనబడక పోవడంతో అందరినూ ఏం జరుగుతుందా అన్న ఆసక్తి మరింత ఎక్కువైంది.

అందరినీ సంతృప్తి పరచేలా జనతాదళ్ అధ్యక్షుడు శ్రీవి.పి.సింగ్ చేత ప్రకటన చేయిస్తూనంటూ దళ్ సీనియర్ నాయకులు శ్రీఅజిత్‌సింగ్, శ్రీఛార్జి ఫెర్నాండెజ్‌లు ప్రకటించినప్పటి నుండి ఈ పదవులు ప్రారంభమయ్యాయి.

తమ మద్దతుదారులను తీసుకొని ఢిల్లీ వెళ్ళిన నాయకులందరూ తిరిగి వచ్చారు. వీరి రాకతో పదవులు మరింత తీవ్రమయ్యాయి తప్ప వాస్తవాలు వెలువడలేదు.

ఎంక్వన్ కమిటీ అధ్యక్షపదవి, జాతీయ సభ పక్ష నాయకుని పదవి అజిత్ వర్గానికి దక్కినట్లు కొన్ని వార్తలు వెలువడ్డాయి.

జనమోర్చాకు చెందిన శ్రీ సంజయ్ సింగ్‌కు ప్రధాన కార్యదర్శి పదవి, జనతాకు చెందిన శ్రీ రియోతిరాన్ సింగ్‌కు సీనియర్ ఉపాధ్యక్ష పదవి దక్కుతాయని భావిస్తున్నారు.

శ్రీ రామన్‌సింగ్ ఈ వార్తలపై తీవ్రంగా ప్రతిస్పందిస్తూ తనకు అర్థం పర్థం లేని పదవులు అవసరం లేదని, దానికన్నా పదవుల పోటీనుండి తప్పుకోవడమే శ్రేయస్కరమని వ్యాఖ్యానించారు. అలహాబాద్ ఉప ఎన్నికల్లో శ్రీ వి.పి. సింగ్ తరపున తీవ్రప్రచారం చేసిన శ్రీ రామన్‌సింగ్‌కు ఆయన వద్ద మంచి పలుకుబడి ఉంది. దీనితో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నియమితులై వివాదాస్పద వ్యక్తిగా తయారైన శ్రీ ములాయంసింగ్‌యాదవ్ కూడా శ్రీ రామన్‌సింగ్‌కు మద్దతునిస్తున్నారు.

అజిత్ వర్గంలో తనకు అనేక మందిమద్దతుదారులున్నారని శ్రీ రామన్, శ్రీ ములాయమ్‌లు అంటున్నారు. ఆ కారణంగా ప్రతిపక్ష నాయకుని ఎన్నిక రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరపమని వీడి పార్టీ నాయకుడు శ్రీ వి.పి. సింగ్ తరచు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈవిధంగా ఎన్నికలు జరిగితే శ్రీ అజిత్ నిలబెట్టిన ఏ అభ్యర్థినైనా సునాయాసంగా దృఢ నమ్మకంతో వీరు ఉన్నారు.

మార్చి 16న శ్రీ అజిత్ విధేయులు 12 మంది శ్రీ ములాయంసింగ్ వర్గంలో చేరారు. లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎంపిక విషయమై శ్రీ అజిత్ సింగ్, శ్రీ ఛార్జి ఫెర్నాండెజ్‌లు పార్టీ కాపన సభ్యులతో సమావేశం కావడానికి కొద్దిసేపటి ముందు ఈ మార్పు జరిగింది. తన వర్గానికి పార్టీలో రెండు పెద్ద పదవులు సంపాదిస్తానని శ్రీఅజిత్ హామీ ఇచ్చారు.

తన రాష్ట్రంలో తన మద్దతుదారులను సంతృప్తిగా ఉంచాలని పార్టీ అధ్యక్షుడు శ్రీ వి. పి. సింగ్ హామీ ఇస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లో పార్టీలో ఉన్న ఉద్రిక్తతలు సడలించడానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ నిర్ణయం తీసుకొన్నా కార్యవర్గ సభ్యులలో దక్కించవలసి ఉంటుందని శ్రీ వి. పి. సింగ్ ప్రకటించారు. సభ్యుల అంగీకారం లేకపోతే కేంద్ర నాయకత్వాన్ని సంప్రదించవలసి వుంటుంది. దీనివల్ల శ్రీ ములాయం సింగ్‌తీసుకున్న ఎన్నిక యాన్నైనా వీరో చేయగలమని శ్రీఅజిత్ మద్దతుదారులు అంటున్నారు.

'నయనార్ ఫాసిస్ట్'

త్రివేంద్రం, మార్చి 30 : కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్ ఫాసిస్ట్ ధోరణితో వ్యవహరిస్తున్నారని రాష్ట్ర బి.జె.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె.జి. మరార్ ఆరోపించారు. మంగళవారంనాడు ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొంటూ పై విధంగా ఆరోపించారు. న్యాయాన్ని తమ చేతులోకి తీసుకొని వ్యవహరించేవారు తమ చేతులనే కోల్పోగలరని ఉద్యమకారుల ఆరోగ్యం దృష్ట్యా శాంతియుత ఆందోళన శ్రేయస్కరం అని శ్రీ నయనార్ ఇటీవల చేసిన ప్రకటనల పట్ల శ్రీ మరార్ తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చేయదగిన విమర్శలు కాదని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఈ విధమైన ప్రకటనలు చేయడం వెనుక ఉద్దేశ్యం తమ రాజకీయ వ్యతిరేకులు ప్రారంభించిన ఆందోళనలను కఠినంగా అణిచివేయాలని తమ పార్టీ కార్యకర్తలకు ఉద్బోధించడమే అని ఆయన ఆరోపించారు.

టెలిఫోన్ డైరక్టరీ విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 30:

హైదరాబాదు, నిజాంప్రాంతాలు నగరవాసుల కోసం హైదరాబాదు టెలికమ్యూనికేషన్స్ శాఖవారు గురువారం ఉదయం కొత్త టెలిఫోన్ డైరక్టరీని విడుదల చేశారు.

సంస్థ జనరల్ మేనేజరు శ్రీ ఎం. అర్. సుబ్రమణ్యం, 1988 సంవత్సరానికిగాను లక్ష 20 వేల ప్రతులను ముద్రించామని చెప్పారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషను సంస్థవారు వరుసగా 3వసారి ముద్రించారని శ్రీ సుబ్రమణ్యం చెప్పారు.

కాంతి భద్రతల పరిరక్షణ స్పెషల్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ కె. విజయరామారావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

శ్రీ విజయరామారావు ప్రసంగిస్తూ టెలిఫోన్ డైరెక్టరీవల్ల ప్రపంచ జ్ఞానం పెరిగే అవకాశం వుందని, మామూలు డిక్షనరీ విద్యార్థుల కెంత ముఖ్యమో, టెలిఫోన్ డైరెక్టరీ అన్ని రంగాల వారికి అంతే అవసరమని అన్నారు.

కరీంనగర్ వద్ద బుధవారంనాడు ఐ.టి.ఐ విద్యార్థులపై పోలీస్ లాఠీచార్జి

కేంద్ర సహాయం మాకెప్పుడూ లభించలేదు

త్రివేంద్రం, మార్చి 30 : కేరళలో లెఫ్టుడెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్.డి.ఎఫ్) అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్రం తమ ప్రభుత్వానికి ఎటువంటి సహాయాన్ని అందించలేదని ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె. నయనార్ ఆరోపించారు.

కేరళలో లెఫ్టుఫ్రంట్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పత్రికలకు విడుదల చేసిన రేడియో ప్రసంగంలో ఆయన ఈ విషయం తెలిపారు.

కేంద్రాన్ని సహాయంకోసం అర్థించిన ప్రతిసారి అనేలు మొండి చెయ్యి చూపడమే లేకపోతే స్వల్ప సహాయాన్ని ఇవ్వడమో జరిగిందని ఆయన అన్నారు. గత ఏడాది వచ్చిన తీవ్ర కరువు సమయంలో కూడా ఇలాగే జరిగిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పాలనలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కేంద్ర ఆర్థిక విధానంవల్ల ఇంకా మీనస్థితిని చేరుకుందని నయనార్ చెప్పారు. వారు విస్పులవిడిగా రాష్ట్ర విధులను ఇచ్చు చేసి ప్రభుత్వాన్ని దివాళా తీయించాలని ఆయన అన్నారు.

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ)లు కలిసి తమ ప్రభుత్వాన్ని ఎందుకు పనికిరానిదిగా ప్రజలలో ప్రచారం చెయ్యాలని ప్రయత్నిస్తున్నాయని నాయనార్ అన్నారు.

చిన్నచిన్న సంఘటనలకి కూడా రాజకీయ రంగువులిమి తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ ఎన్నికల వాగ్దానాలని ఇంకా పూర్తిగా అమలు పరచలేదని వాటిని పూర్తి చేయటానికి కృషి చేస్తామని ఆయన చెప్పారు.

కాని అన్ని సంక్షోభాలకి కట్టుబడి తాము ప్రజల అభివృద్ధికి ఎన్నో పనులు చేపట్టామని నయనార్ అన్నారు. కాని

బాబరీ మసీదుపై కేంద్ర నిర్ణయం: నాయకుల హర్షం

న్యూఢిల్లీ, మార్చి 30 : బాబ్రీ మస్జీద్, రామజన్మ భూమి వివాదాన్ని అలహాబాద్ హైకోర్టుబెంచ్‌కి నివేదించాలని కేంద్రం తీసుకొన్న నిర్ణయం పట్ల రాజకీయ నాయకులు హర్షం వ్యక్తపరిచారు.

కోర్టు తీర్పు వచ్చే వరకు ప్రజలు ఓపికతో, సామరస్యంగా ఉండాలని ప్రతిపక్షాలు కోరాయి. హోంమంత్రి శ్రీబూటాసింగ్‌తో ప్రతిపక్షాలు సమావేశమై ఈ వివాదాన్ని త్వరలో కోర్టు పరిష్కరించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాయి.

అన్నివర్గాల ప్రజలుకోర్టుతీర్పుకుకట్టుబడి ఉండాలని కూడా ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ప్రజలను రెచ్చగొట్టడానికి ఈ ఉదంతాన్ని ఆసరాగా తీసుకుని విదేశీ శక్తులు అరాచకాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సి.పి.ఎం. నాయకుడు శ్రీ సమర్ ముఖర్జీ అన్నారు.

ఇలాంటి విద్రోహ శక్తులను తుదముట్టించడానికి రాజకీయ పార్టీలు అన్నీ కలసి కట్టుగా పోరాడాలని ఆయన కోరారు. ఎన్నికలకోసం, కులమత వైషమ్యాలను రెచ్చగొట్టే సంఘ విద్రోహశక్తులతో ప్రజలు చేయికలపవని ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు.

ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు శ్రీ చిత్తబసు మాట్లాడుతూ, ఈ విషయంలో బి. జె. పి. వాదన సరైనదని, అక్కడ అప్పటికే గుడి ఉన్నందున అప్రదేశం రామజన్మ భూమే అని ఆయన అన్నారు.

పాలస్తీనా అధ్యక్షునిగా అరాఫత్

ట్యునిస్, మార్చి 30:

పాలస్తీనా దేశాధ్యక్షునిగా శ్రీ యాసర్ అరాఫత్‌ను పాలస్తీనా విమోచన సంస్థ (పిఎల్‌ఓ) ప్రతిపాదించినట్లు పిఎల్‌ఓ అధికారి ఒకరు తెలిపారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

పిఎల్‌ఓ కేంద్రసమావేశంలో రేపు ఈ ప్రతిపాదనను ఎన్నికకు పెడతారనిరని శ్రీ అహ్మద్ అబ్దుల్ రహ్మాన్ చెప్పారు.

అల్జీర్స్‌లో గత నవంబర్‌లో జరిగిన 19వ అత్యవసర సమావేశంలో పాలస్తీనా దేశ అవిర్భావం జరిగినట్లు పాలస్తీనా జాతీయ కౌన్సిల్ ప్రకటించింది.

విజయవంతమైన 2వ వారం

దేవి 70mm రోజూ 4 ఆటలు 11.00 2.00 6.00 9.00
రాజేశ్వర్ 2.00 6.00 9.00
రామకృష్ణ 70mm రోజూ ఉ. 11.00 గం.కు
నేటి నుండి గోకుల్ 70mm ఆదివారం వరకు రోజూ 4 ఆటలు 12.00 3.00 6.45 9.45
తరిగి 3వ తేదీ సోమవారం నుండి
మహేశ్వరి 70mm & మంజు ఎ/సి ఉ. 11.30 గం.కు
నేడే ఆఖరి రోజు
మేనక 11.00 2.00 6.00 9.00
నటరంగ్ 11.45 3.00 7.00 10.00
శోభన 2.00 6.00 9.00
సురేష్ 70mm-సత్యం 70mm 2.45 6.45 9.45
అడ్వాన్సు బుకింగ్ : దేవి 70mmలో ఉ. 11గం. నుండి మ. 1గం. & సా. 4గం. నుండి 5గం. వరకు.
జెమిని ఎ/సి (వరంగల్) రాజరాజేంద్ర (నిజామాబాదు)
వెంకటసాయి 70mm (కరీంనగర్) శ్రీనివాస ఎ/సి (ఖమ్మం)
నేటి నుండి దుర్గకళామందిర్ కొత్తగూడెం
రామాటాకీస్ (కొత్తగూడెం) వెంకటేశ్వర (మిర్యాలగూడ)
శకుంతల (మిర్యాలగూడ) శ్రీనివాస ఎ/సి (మంచిర్యాల్)
వసంత టాకీస్ (మంచిర్యాల్) ఆఖరి రోజు వెంకట్రామ కళామందిర్ (వరంగల్)
శ్రీదేవి ఎ/సి (హనుమకొండ) పవన్ 70mm (నిజామాబాదు) అలంకార్ (హనుమకొండ)
నేటి నుండి సరోజ్ (మహబూబ్‌నగర్) శ్రీదేవి (న్యూ వేట్)
★ హెచ్చరిక: ఈ చిత్రానికి సంబంధించిన వీడియో హక్కులు ఎవ్వరికి ఇవ్వలేదు. ఎవ్వరైనా ఎక్కడైనా వీడియో కాసెట్స్ ప్రదర్శించిన, రవిగియున్న వీడియో హక్కులను చట్టము 1957 సెక్షన్ 51, 52A, 63, 64 మరియు 68A క్రింద మేము కాపీరైటు నివేదిక, క్రిమినల్ చర్యలకుబాధ్యులగుదురు. అన్ని హక్కులైన ప్రత్యేక కోర్టుగుర్తుంచబడ్డవి.
— నవయుగ రిలీజ్

నేడే బ్రహ్మాండమైన విడుదల

యూనానోకింగ్ వైనమిక్ "గోవిందా" బ్యూటీక్వీన్ "నీలం"
అద్భుతంగా నటించిన ప్రేమకథాచిత్రం

కా॥ శశికపూర్, గోవిందా, నీలం, అమ్రిష్‌పురి, రాజామురాద్, అంజనా ముంతాజ్, సత్యన్‌కప్పు, యూసన్‌పర్వీజ్, ఇఫ్తికార్ & క్రొత్తగా పరిచయం చేయబడుతున్న రాల్వీందర్.

నేటినుండి ఆదివారం వరకు రోజూ 4ఆటలు

మహేశ్వరి 70 ఎం.మి. అజంతా రామా (బహదూర్‌పుర)
11.45 2.45 6.00 9.00
ఫర్జ్ ఔర్ జంగ్
షామ్ కమల్ ఆ(ఎ/సి)
12.30 3.30 6.30 9.30
3వ తేదీ సోమవారం నుండి కోరిన (రోజూ 11.45గంటకు)
అడ్వాన్సు బుకింగ్ ఉ 11 నుండి మ 1గం., సా. 4నుండి 6గంటవరకు.
—సాబూ ఎంటర్‌ప్రైజెస్ రిలీజు

పుదాను, దొంగలు, విజయవాడ, కేరళ, వైజాగ్‌లలో క్యాన్సు రిద్ధ వృష్టించి నేడే హైదరాబాదు నగరానికి విచ్చేస్తున్నది.

షాలిమార్ 70mm ఎ/సి (రాంకోఠి)
రోజూ 3ఆటలు 4.00 7.00 10.00
పట్టపగలే మానవంగాలు. దోపిడీలు — — — ఎవరీ దోపిడీదారులు నేర్పులేక పోలీసులా? వీరిని పట్టుకోడానికి సాహసించిన ఒక పోలీసు ఏటి ధైర్య సాహసగాథ.

"ది టఫ్ కాప్స్"
(బచ్చితంగా పెద్దలకు మాత్రమే)
అడ్వాన్సు బుకింగ్ : ఉ. 11 నుండి మ. 1గం. సా. 4 నుండి 5గం. వరకు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

సూపర్‌స్టార్ "కృష్ణ" అద్భుత నటనకు ప్రతిరూపం
నేటినుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు



సుదర్శన్ 35mm ఎ/సి శోభన మీరాడిల్ అంజలి మేనక ద్వారకాముదర్శి
శ్రీకృష్ణ చిత్రమందిర్ (ఉప్పల్)
11.00 2.00 6.00 9.00
రాజధాని 70mm సత్యం 70mm నటరంగ్
శ్రీదేవి ఎ/సి గీత ఎ/సి సంపూర్ణ
12.00 3.00 7.00 10.00
షాలిమార్ 70mm రామకృష్ణ 35mm
రోజూ ఉ. 11.30 గం.ల ఆటలు
ఏప్రిల్ 3వ తేదీ నుండి అందా 70mm (మెహదీపట్నం) అజంతా 70mm (సికింద్రాబాదు)
రోజూ ఉ. 11.30 గం.లకు
కాకతీయ 70mm (వరంగల్) వెంకటరమణ (వరంగల్) శ్రీదేవి (హనుమకొండ)
పవన్ 70mm (నిజామాబాదు) అందా పిక్చర్స్ ప్యారెన్ (ఖమ్మం) శివశంకర్ (ఖమ్మం)
అడ్వాన్సు బుకింగ్ సుదర్శన్ 35mmలో ఉ. 11 నుండి మ. 12 గం., సా. 4 నుండి 5 గం.ల వరకు & ఇతర థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా గలదు.
—సైదాం : రవిరాజ్ పిక్చర్స్ రిలీజు

ఏప్రిల్ 1989 సంచిక వెలువడింది!

ఈ సంచికలో...
కనువిప్పు
జీవ పరిణామం
క్విజ్ టైమ్
కాకి చెప్పిన పాఠం
శనిగ్రహంవిశేషాలు
రోనీమ్యాన
(మరపురాని మహనీయులు...)
పాప్పాటిస్ట్ గవర్రాజు



పంశీగాడి కుక్కపిల్ల (సీరియల్)
ప్రపంచ దేశాలు
పజిల్ పేజి
ఇన్‌స్పెక్టర్ గరుడ (సీరియల్)
చేపలు-చూపులు
ఎంత ప్రపంచం
రసరమ్యరామాయణం

ఆంధ్రపత్రిక ప్రచురణ